
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
మంగళవారం 12 మార్చి 2024

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్లు కాదు, ఏకంగా ఊళ్లు నిర్మించి ఇస్తున్నాం.. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి ఇళ్లిచ్చిన ఘనత మాది.. ఇదీ ప్రభుత్వంలోని పెద్దలు గత మూడేళ్లుగా ఊదరగొడుతున్న మాట. దీనికోసం భారీగా నిధులు ఖర్చు చేసి, పేదలకు ఇళ్లు ఇచ్చేసినట్టు కలరింగిచ్చింది. పాపం పేదలు కూడా నిజమేనని నమ్మేశారు. చివరకు నిర్మాణాలు పూర్తయిన ఇళ్లపై వైఎస్, జగన్ ఫొటోలు, వారిపేర్లు బలవంతంగా రాయించారు. కొన్నిచోట్లయితే ఏకంగా వైసీపీ రంగులు వేయించారు. దీనిపై కేంద్రం సీరియస్ కావటంతో వాటిని తీసేయించి, పీఎంఏవై బోర్డులను లబ్ధిదారుల వివరాలతో అంటించారు. ఆ తర్వాత లబ్ధిదారులకు అసలు పరీక్ష ఎదురైంది. ఇల్లు పూర్తయిన తర్వాత రావలసిన ఆఖరి బిల్లు నెలల తరబడి ఖాతాల్లో పడకపోవటంతో ఎదురుచూపులు చూస్తున్నారు. వారికి సమాధానం చెప్పే వారే కరువయ్యారు.



- సభ విజయవంతానికి పలు కమిటీల ఏర్పాటు
- జనసేన, బీజేపీ నేతలకు కూడా కమిటీల్లో బాధ్యతలు
- ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా నేతలందరికీ కమిటీల్లో చోటు

దద్దరిల్లేలా..

- ప్రతిష్ఠాత్మకంగా చిలకలూరిపేట బహిరంగ సభ

గుంటూరు, మార్చి 11(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం - బీజేపీ - జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో విడుదల కోసం చిలకలూరిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను టీడీపీ రాష్ట్ర నాయకత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేట నియోజక వర్గంలోని బొప్పూడి వద్ద జరగనున్న ఈ సభని కనీవిని ఎరుగని రీతిలో బ్రహ్మాండంగా నిర్వహించాలని నిర్ణయించింది. తొలుత టీడీపీ - జనసేన సభగా దీనిని నిర్వహించాలని భావించారు. అయితే రెండు రోజుల క్రితం బీజేపీతో పొత్తు కుదరడంతో మూడు పార్టీల ఉమ్మడి సభగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీని



బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న టీడీపీ, జనసేన బృందం (పాత చిత్రం)

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆహ్వానించారు. అందుకు ఆయన సమ్మతించిన దృష్ట్యా రానున్న ఆది వారం సభని గ్రాండ్ సక్సెస్ చేసేందుకు పలు కమిటీలను నియమించారు. ఈ సభ ద్వారా ఎన్నికల ప్రభంజనానికి శ్రీకారం చుట్టాలని చంద్రబాబు భావిస్తూ కమిటీల ఏర్పా టుకు ఆదేశాలు జారీ చేశారు.

కీలకమైన సమన్వయ కమిటీలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యేలు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారు రాజేష్, జనసేన నుంచి గాదె వెంకటేశ్వరరావు, షేక్ రియాజ్, చల్లపల్లి శ్రీనివాస్, బీజేపీ నుంచి పాతూరి నాగభూషణం, ఎస్.దయా కర్‌రెడ్డిని నియమించారు. ఇదేవిధంగా వేదిక నిర్వహణ, సభా ప్రాంగణం, ఆహారం, తాగునీరు, పబ్లిక్ కో-ఆర్డినేషన్, మీడియా, వసతి సదుపాయాలు, పార్కింగ్, వాలంటీర్ కో-ఆర్డినేషన్, రవాణ, నగర అలంకరణ, వైద్య సదుపాయాలు, ప్రథమచికిత్స, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీలను ఏర్పాటు చేశారు. వీటిల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులకు కీలకమైన బాధ్యతలు కేటాయించారు. వారిని మంగళవారం నుంచే సభాస్థలి వద్దకు వెళ్లి ఏర్పాట్లు చూసుకోవాల్సిందిగా ఆదేశించారు.

ఎంపీ అభ్యర్థులకు బాధ్యతలు

గుంటూరు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు తో పాటు ఇన్‌ఛార్జ్‌లు బి.రామాంజనేయులు, నసీర్ అహ్మద్, చదలవాడ అరవిందబాబు, కోవెలమూడి నానిలకు నగర అలంకరణ కమిటీలో బాధ్యతలు కేటాయించారు. అలానే బీజేపీ గుంటూరు పశ్చిమ నేత వల్లూరు జయప్రకాష్ నారాయణని కూడా ఇదే కమిటీలో నియమించారు. చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ నాయకులు తాతపూడి గణేష్, గరికపాటి శివశంకర్‌లను వసతి సదుపాయాల కమిటీలో నియ మించారు. దాదాపుగా 10 లక్షలమందితో ఈ భారీ బహి రంగ సభని నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయించిన దృష్ట్యా ఆ మేరకు చర్యలు చేపట్టారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం) 6.22(మంగళవారం)
సహేరీ (ఉదయం) 5.01 (బుధవారం)

ఆఖరి బిల్లు.. నిల్!

- జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల పరిస్థితి ఇదీ
- సొమ్ము కేంద్రానిది... సోకు వైసీపీ సర్కారుది
- కేంద్ర ఇచ్చిన నిధుల వాటా రూ.1.5 లక్షల వరకు ఓకే
- రాష్ట్రం వాటా రూ.30వేల కోసం ఎదురుచూపులు
- ఇళ్లు పూర్తయి ఇళ్లలోకి వెళ్లిన లబ్ధిదారులకు నిరాశే
- ఇప్పటికే పిల్లర్ల కోసం చేసిన అప్పులు తీర్చలేక తిప్పలు
- ఇళ్లొచ్చిన ఆనందం కంటే అప్పుల బాధలే ఎక్కువ



ఇళ్ల నిర్మాణం పూర్తయి, గృహ ప్రవేశాలు జరిగిన ఇళ్లు

తెనాలి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా కింద మొదటి విడత కింద 509 లేఔట్లలో 1,30,148 ఇళ్లు, రెండో విడత కింద మరో లక్షకు పైగా ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వీటిలో మొదటి విడత 2023కే పూర్తికావాలి. కానీ వీటిలోనూ ఇంకా నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు రెండువేలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, వీటికి బిల్లులన్నీ మంజూరయ్యాయని అధికారులు చెబుతుంటే, లబ్ధిదారులు మాత్రం ఇంకా ఒక బిల్లు పడలేదంటున్నారు. అయితే ఒక ఇంటికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటావరకు బిల్లులు పడిపోతే, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా మాత్రం ఆలస్యమవుతోంది అనేది అధికారుల మాటే. అంటే సొమ్ము కేంద్రానిదైతే, సోకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం బాగానే చేసేసింది.

ఇంటికిచ్చే నిధులు ఎంతంటే..

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించుకోటానికి నిధులు మంజూరు చేస్తుంది. వీటినే రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపికచేసి నిధులు విడుదల చేస్తుంది. అయితే దీనిలో ఒక్కో ఇంటికి ఇవ్వాల్సింది రూ.1.80 లక్షలయితే, దీనిలో రూ.1.50 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే, మిగిలిన రూ.30వేలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వ వాటాకింద రాష్ట్రాలు మంజూరు చెయ్యాలి. ఇది కూడా అర్బన్ కేంద్రాల్లో మాత్రమే. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ.1.5 లక్షలు కేంద్ర ఇస్తుంటే, మిగిలిన రూ.30వేలకు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కింద 90 రోజులు పనిదినాలను కేటాయించి, నిర్మాణానికి సంబంధించి పేదలతో చేయించుకున్న పనికి ఆ మొత్తాన్ని మంజూరు చేస్తారు. ఇంతవరకు గ్రామీణ ప్రాంతాల్లో బాగానే ఉంది. అయితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మాత్రం లబ్ధిదారులకు ఇబ్బంది వచ్చిపడింది. ఈ చివరి విడత కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చెయ్యాల్సిన మొత్తాన్ని మాత్రం పనులు పూర్తయి, ఇంటిలోకి వెళ్లిన నెలల తర్వాత కూడా వెయ్యకపోవటం విమర్శలకు తావిస్తోంది.

లబ్ధిదారుల ఆందోళన..

కేంద్రం ఇంటి నిర్మాణానికి ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం బేస్‌మెంట్ మినహా పిల్లర్లు పైవరకు ఉండవు. అయితే జిల్లాలోని మట్టి స్వభావం ప్రకారం కానీ, ఇక్కడి నిర్మాణాల తీరును బట్టి కానీ లబ్ధిదారులు శ్లాబ్ వరకు పిల్లర్లు అవసరమనే ఆలోచనతోనే నిర్మాణాలు చేపట్టారు. అయితే ఇవన్నీ చెయ్యాలంటే రూ.1.8 లక్షల నిధులు సరిపోవు. దీనికోసం బేస్‌మెంట్ తర్వాత ఐదు పిల్లర్లు కావాలంటే రూ.35వేలు, 9 పిల్లర్లు కావాలంటే రూ.50 వేలు అవసరమవుతుందని అంచనా వేశారు. దీని ప్రకారం ఇంటినిర్మాణానికి అయ్యే అదనపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని మొదట చెబితే జనం సంబరపడ్డారు. చివరకు డ్వాక్రా సంఘాల ద్వారా ఈ మొత్తాలను రుణం కింద మంజూరు చేయించి లబ్ధిదారుల నెత్తిపై మరో భారాన్నీ ప్రభుత్వం పడేసింది. ఈ డబ్బుకు సంబంధించి నెలవారీ మొత్తాలు చెల్లించటానికే ఇబ్బందయితే, అప్పులుచేసి తెచ్చిన డబ్బుతో ఇళ్లు నిర్మించేసుకుంటే, వాటికి చివరకు రావలసిన రూ.30వేల బిల్లును కూడా ప్రభుత్వం వేయకపోవటం, వీటికి సంబంధించి ఒక్క ప్రకటన కూడా చేయకపోవటంతో పట్టణ ప్రాంతాల్లో ఉండే అధికార పార్టీ నేతలే సమాధానం చెప్పలేక ఇబ్బందిపడుతున్న పరిస్థితి. అయితే తాజాగా ఐదు నెలలకు ముందు పూర్తయిన ఇళ్లకు సంబంధించిన కొద్దిపాటి బిల్లులు మాత్రం వేశారని, ఆ తర్వాత పూర్తయిన ఇళ్లకు బిల్లుల విషయం మాత్రం నోరు మెదపటంలేదని అంటున్నారు. రానున్నది ఎన్నికల కాలం కావటంతో ఎప్పటికి అందుతాయోనని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వైఎస్, జగన్ ఫొటోలతో ఉన్న ఇళ్లపై వాటిని తీసేసి ఆ స్థానంలో కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలకనుగుణంగా ఉన్న వివరాలతో కూడిన బోర్డు

రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల ఎప్పటికో!

ఒక ఇంటి నిర్మాణం చేపట్టాక పునాదులు, బేస్‌మెంట్, గోడలు, శ్లాబ్, తర్వాత ఫినిషింగ్ పనులకు బిల్లులను ప్రభుత్వం విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తుంది. అయితే శ్లాబ్ పూర్తయ్యే వరకు అన్ని విడతల వరకు డబ్బు బాగానే పడిందని, చివరి ప్లాస్టింగ్ బిల్లు రూ.30వేలు మాత్రం నెలలు గడుస్తున్నా పడటంలేదని లబ్ధిదారులు చెబుతున్నారు. అయితే అధికారులు కూడా అవి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటాకావటం వల్ల ఆలస్యమవుతుందని లబ్ధిదారులకు నచ్చచెబుతున్నారే కానీ, వాటి మంజూరు విషయంలో ఏమీ చేయలేకపోతున్నారనేది వారి ఆవేదనే. తెనాలి మండలం నేలపాడులో రామకోటమ్మ అనే లబ్ధిదారు, రూరల్ పరిధిలోని లేఔట్‌లలోని సుజాత, మరియమ్మ, సుగుణకుమారి, మరికొందరు తమ ఇళ్లు పూర్తయి మూడు నెలల నుంచి ఆరు నెలలయినా ఇంతవరకు బిల్లు పడలేదని వాపోతున్నారు. హౌసింగ్ కార్యాలయానికి అనేకసార్లు తిరిగినా ఫలితం లేకపోయిందని, చేసేదిలేక వదిలేశామని చెప్పారు.



- ఎత్తిపోతల పథకం నిర్మించే ప్రదేశం ఇదే

వరికపూడిశెల కలేనా?

- 70 ఏళ్లుగా ఎదురు చూపులే
- ఎన్నికల హామీగానే మిగిలిపోయిన వైనం.. నిర్మాణం శూన్యం
- ఎన్నికల కోసం హడావుడిగా సీఎం శంకుస్థాపన
- రూపాయి విదిల్చలేదు
- ఇంకా పర్యావరణ అనుమతులు రాలేదు

విభాగం	మండలం	విస్తీర్ణం(ఎకరాల్లో)	అంచనా (కోట్లలో)
ఫేజ్ 1	వెల్దుర్తి	24,900	340
ఫేజ్ 2	దుర్గి, బొల్లాపల్లి	48,236	1273

పల్నాడు ప్రజల కల.. వరికపూడిశెల.. రాజకీయ పార్టీలకు వాగ్దానంగా మారిపోయింది. ప్రభుత్వాలకు ఎన్నికల ముందే ఇది గుర్తుకు వస్తుంటోంది. ఇదే రీతిలో ఈసారి కూడా ఎన్నికలు జరగనున్న తరుణంలో పల్నాడు ఓటర్లకు గాలం వేసేందుకు సీఎం జగన్ మరోసారి వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి గత నవంబరు నెలలో శంకుస్థాపన చేశారు. ఇది ఓటర్లని మభ్యపెట్ట డానికేనని ప్రతిపక్షాలు ఆరోపి స్తున్నాయి. 2019 ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మించి నీరు ఇస్తామని ప్రక టించిన సీఎం మాట తప్పారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వరికపూడిశెల నిర్మిస్తాం.. నిర్మించలేకపోతే ఓట్లు అడగనని చెప్పారు. ఆయన కూడా హామీని అమలు చేయడంలో మాట తప్పారని రైతులు విమర్శిస్తున్నారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

వరికపూడిశెల.. ఎన్నికలకే పరిమితమైంది. 70 ఏళ్లుగా వరికపూడిశెల కోసం రైతన్నలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ప్రతి ఎన్నికల ముందు వరికపూడిశెలను రాజకీయ పార్టీలు వారి ఎన్నికల హామీలో చేరుస్తున్నాయి. వీరి మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులకు అధికారంలోకి వచ్చిన పాలకులు మొండిచేయి చూపడం ఆనవాయితీగా వస్తోంది. వరికపూడిశెల ఎత్తిపోతల పథకంపై రైతుల్లో నమ్మకం సన్నగిల్లిపోతోంది. ఇటీవల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హడావుడిగా శంకుస్థాపన చేసి మరోసారి తమను మోసగించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూపాయి నిధులు ఇవ్వకుండా.. పర్యావరణ అనుమతులు లేకుండా ఎన్నికల్లో తమ ఓట్లు కోసం సీఎం శంకుస్థాపన చేశారన్న అభిప్రాయం రైతుల నుంచి వ్యక్తమవుతోంది. వరికపూడిశెల నిర్మాణానికి ఇప్పటికి నాలుగుసార్లు శంకుస్థాపనలు చేశారు. నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

1950 నాటి ఆలోచన..!

కృష్ణమ్మ చెంతనే ఉంది.. అయినా సాగుకు కాదు కదా.. తాగడానికే గుక్కెడు నీరు దొరకని దుస్థితి. సారవంతమైన భూమి ఉన్నా బీడు పెట్టుకోవాల్సి వస్తోంది. వెల్దుర్తి మండలం గంగలకుంట సమీపంలో ప్రకృతి సిద్ధంగా వరికపూడిశెల (దొమ్మర్లగొంది) ఏర్పడింది. సుదూర ప్రాంతం నుంచి ప్రవహిస్తున్న కృష్ణమ్మ రెండు కొండల మధ్య ఎప్పుడూ నిలిచే ఉంటుంది. సాగర్ బ్యాక్ వాటర్ నీటిమట్టం 250 అడుగులకు పడిపోయినా ఈ ప్రాంతంలో మాత్రం నీరు తగ్గకపోవడం దీని విశిష్టత. దీనికి లిఫ్ట్ అమర్చితే జిల్లాలోని బొల్లాపల్లి, వెల్దుర్తి మండలాల్లోని వేలాది ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు. ఆయా ప్రాంతాలకు సహజ సిద్ధంగా ఏర్పడ్డ కాలువలు కూడా ఉన్నాయి. వర్షాభావం ఉండే ఎగువ పల్నాడులో ఎత్తిపోతల పథకాలే తాగు, సాగుకు ప్రత్యామ్నాయ మార్గమని ఖోస్లా కమిటీ సూచనలు చేసింది. దీంతో 1950లోనే ఇక్కడ ఎత్తిపోతల పథకం నిర్మించాలని అప్పటి పాలకులు ఆలోచన చేశారు. 1996, 2008, 2017లో అప్పటి ప్రభుత్వాలు శంకుస్థాపనలు చేశాయి. అయితే పనులు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి 2008 జూన్ 6న శంకుస్థాపన చేసి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం మైనర్ ఇరిగేషన్ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. అయితే ప్రస్తుతం ఈ కార్యాలయం పని చేయడంలేదంటున్నారు.

ఎలాంటి నిధులు కేటాయించలేదు..

ఈ ప్రాజెక్టు మొదటి దశలో మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలోని 24,900 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా డిజైన్ చేశారు. రెండోదశలో దుర్గి, వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలాల్లో మరో47,876 ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా మొత్తం 72,776 ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం తొలిదశలో పనులకు రూ.340.26 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేసింది. అయితే బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించిన దాఖలాలు లేవు. వరికపూడిశెల పూర్తి చేయాలని రైతుసంఘాలు, ప్రతిపక్షాలు కోరినా ప్రభుత్వం స్పందించలేదు. వరికపూడిశెల వస్తే వెల్దుర్తి మండలంలో సాగునీటి కష్టాలు దూరమవుతాయి. బోరువేస్తే రూ.4 లక్షల వరకు ఖర్చు. నీరు పడకపోతే ఈ డబ్బులు దండగే. త్వరగా ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. ఈ ఎన్నికల్లో కూడా ప్రధాన పార్టీలు వరికపూడిశెల పూర్తి చేస్తామని మరోసారి హామీ ఇస్తున్నాయి. ఈసారి గెలిచే వారైనా వరికపూడిశెల పూర్తి చేస్తారని రైతులు ఆశిస్తున్నారు.

నిధుల విడుదల ఏదీ?

ఎత్తిపోతల నిర్మాణానికి అటవీ, వన్యప్రాణి సంరక్షణ శాఖల నుంచి అనుమతులు లభించాయని సంబంధిత అధికారులు తెలిపారు. పర్యావరణ అనుమతుల రావాల్సి ఉందని వారు పేర్కొన్నారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణ శాఖల నుంచి అనుమతులు తీసుకురావడంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విశేషంగా కృషి చేశారు. పథకానికి శంకుస్థాపన చేసిన సీఎం నిధుల విడుదలను విస్మరించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈసారి కూడా ప్రధాన పార్టీలు వరికపూడిశెలను పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నాయి. మరీ ఏ పార్టీ మాటలను రైతులు విశ్వసిస్తారో చూడాలి.

ముందే తొందర

- బైపాస్ పనులు పూర్తికాకుండానే... హడావుడిగా ప్రారంభోత్సవం
- పనులు పూర్తయ్యేందుకు మరో 2 నెలల సమయం
- ఎన్నికల కోసమే ముందస్తు ప్రారంభోత్సవాలు



ఆర్‌ఓబి రెండవ వైపు ఇంకా మొదలు పెట్టని పనులు

పిడుగురాళ్ల, మార్చి11: పిడుగురాళ్ల బైపాస్ రహదారి పనులు పూర్తికాకుండానే వైసీపీ నేతలు హడావుడిగా ప్రారంభోత్సవం చేసేశారు. అద్దంకి- నార్కెట్‌పల్లి రహదారిలో కొండమోడు నుంచి ఖలీల్ దాబా వరకు 6.15 కిలోమీటర్లు దూరం బైపాస్ పనులు గత కొన్నేళ్లగా నిలిచిపోయాయి. నిధులు లేక నత్తనడకన సాగిన బైపాస్ పనులపై పట్టణ ప్రజలు, ప్రజాసంఘాల నేతలు పలుమార్లు ఆందోళన చేసినా నాన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్వాహకులు మాత్రం ఇదిగో.. అదిగో అంటూ నాలుగు వాయిదాలు మార్చారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు నాలుగు ప్రారంభోత్సవ తేదీలు మార్చారు. పిడుగురాళ్ల బైపాస్ రహదారిపై ఆర్‌ఓబీ నిర్మాణ పనులు కూడా పూర్తికాలేదు. ఆర్‌ఓబీపై గడ్డర్లు ఏర్పాటు చేసి స్లాబు వేయాల్సి వుండగా ఆ పనులు కాస్త జాప్యంగా జరిగాయి. ఆర్‌ఓబీకి రెండు వైపుల నాలుగు లైన్ల రహదారి పూర్తి చేయాల్సి వున్నా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఎన్నికల కోడ్ వస్తుందన్న ముందస్తు సమాచారంతో హడావుడిగా బైపాస్ నిర్మాణం పూర్తయినట్లు ప్రారంభోత్సవాన్ని ఫిబ్రవరి 26వ తేదీన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ల చేతులమీదుగా చేశారు.

పూర్తి కావాలంటే మరికొన్నాళ్లు ఆగాల్సిందే..

పిడుగురాళ్ల బైపాస్ నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో అవ్వాలంటే మరో రెండు నెలల సమయంపైగా పట్టే అవకాశం వుంది. బైపాస్ రహదారిలో ఇంకా కొంతదూరం తారురోడ్డు వేయడంతో పాటు ఆర్‌ఓబీకి ఒకవైపు ఇంకా గడ్డర్లు ఏర్పాటు చేసి స్లాబు వేశాక వాటర్ క్యూరింగ్ పూర్తయ్యే సరికి మరికొన్ని నెలలు సమయం పట్టే అవకాశం వుంది. గత వారం హడావుడిగా ప్రారంభోత్సవం చేసినప్పుడు ఆర్‌ఓబీపై తాత్కాలికంగా ఒకటి, రెండు వాహనాలతో రాకపోకలు సాగించి మమ అనిపించారు. ప్రారంభోత్సవం అయిన తరువాత పనులు పూర్తికాలేదంటూ ఎక్కడికక్కడ బారికేడ్లు అడ్డుగా పెట్టేశారు. ఆర్‌ఓబీ వద్ద రక్షణ గోడకు సంబంధించి సెంట్రింగ్ పనులు ఇప్పుడే మొదలయ్యాయి. ఇప్పటికే పిడుగురాళ్ల పట్టణంలో భారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జటిలమవుతోంది. తాత్కాలికంగా భారీ వాహనాలను పోలీస్‌స్టేషన్ పక్కనుంచి బైపాస్ రహదారిలోకి మళ్లించినప్పటికీ పోలీస్‌స్టేషన్ మలుపు వద్దనే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఎన్నికల హడావుడితో పనులు త్వరగా చేయాలని అధికార పార్టీ నేతలు పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకురావడంతో పనుల్లో కూడా నాణ్యత కొరవడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బైపాస్ పనులు పూర్తికాకుండానే ఎన్నికల కోసమే హడావుడిగా ప్రారంభోత్సవం చేయడం ఏంటంటూ పట్టణ ప్రజలు, ప్రజాసంఘాల నేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

పిడుగురాళ్ల ఆర్‌ఓబి వద్ద సైడ్ వాల్ నిర్మాణానికి ఐరన్ పనులు చేపడుతున్న దృశ్యం



ఆంధ్రజ్యోతి
నవ్య | చిత్రజ్యోతి
మంగళవారం • 12 మార్చి 2024
cinema@andhrajyothy.com



జీవితంలో ఒక్కసారైనా తళుక్కున మెరవాలని, ఒక్కసారైనా గెలిచి నిలవాలని సినీ కళాకారులు కలలు కనే వేదిక.. ఆస్కార్స్. ప్రారంభమై 96 ఏళ్లు గడిచినా ఈ అవార్డులకు ఉండే క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు సరికదా ప్రతి ఏడాది మరింత పెరుగుతోంది. గోల్డెన్ గ్లోబ్, బాఫ్తా, కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లాంటివి ఎన్నున్నా ప్రపంచ సినిమా ప్రతిష్ఠాత్మకంగా భావించేది ఆస్కార్ అవార్డులే. ఎప్పటిలాగే ఈ ఏడాదీ ఎన్నో చిత్రాలు, నటీనటులు, సాంకేతిక బృందాలు ఆస్కార్ బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నాయి.

గెలుపు గుర్రం ఓపెన్‌హైమర్

అంగరంగ వైభవంగా...




ప్రపంచ వ్యాప్తంగా సినీప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆశగా ఎదురు చూసే ఆస్కార్ అవార్డుల వేడుక ఆదివారం రాత్రి లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఘనంగా జరిగింది. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడులకు నిరసిస్తూ కొంతమంది ఆందోళనకారులు డాల్బీ థియేటర్ ముందు నినాదాలు చేస్తున్న నేపథ్యంలో ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. గత ఏడాది ఇదే వేదికపై ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి కాంబినేషన్‌లో వచ్చిన 'ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని 'నాటు నాటు' పాట ఆస్కార్ అవార్డ్ సాధించి, తెలుగు సినిమా సత్తా చాటింది. ఈసారి ఆస్కార్ అవార్డుల్లో భారతీయ సినిమా మెరుపులు ఏమీ లేవు. సినిమా విడుదలైన దగ్గర నుంచి వార్తల్లో నిలిచి అందరి దృష్టినీ ఆకట్టుకొన్న 'ఓపెన్‌హైమర్' చిత్రం ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు అవార్డులు సాధించి, చరిత్ర సృష్టించింది. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వం వహించిన ఈ బయోగ్రాఫికల్ థ్రిల్లర్ ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడితో సహా ఏడు అవార్డులు సొంతం చేసుకుంది. 53 ఏళ్ల క్రిస్టఫర్ నోలన్ చిత్రాలకు ఆస్కార్ అవార్డులు రావడం కొత్త కాదు కానీ ఒక దర్శకుడిగా మాత్రం ఆయన ఈ అవార్డ్ అందుకోవడం ఇదే తొలిసారి. 'ఓపెన్‌హైమర్' చిత్రం కోసం మూడేళ్లు ఎంతో కష్టపడ్డారు నోలన్. 2020లో వచ్చిన 'టెనెట్' చిత్రం తర్వాత మరో సినిమా జోలికి పోకుండా 'ఓపెన్‌హైమర్' చిత్రం మీదే ప్రత్యేక దృష్టి పెటారు నోలన్. మరో విషయం ఏమిటంటే ఆయన రూపొందించిన తొలి బయోపిక్ ఇదే. 'అమెరికన్ ప్రొమేథియస్': 'ద ట్రయంప్ అండ్ ట్రాజెడీ ఆఫ్ జె రాబర్ట్ ఓపెన్ హైమర్ అనే పుస్తకం ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు నోలన్. మూడు గంటల రన్‌టైమ్‌తో ఆయన చిత్రాల్లో తొలి స్థానంలో నిలిచిన 'ఓపెన్‌హైమర్' లో కిలియన్ మర్ఫీ ముఖ్య పాత్ర పోషించారు. ఉత్తమ నటుడుగా ఆయన అవార్డ్ అందుకుంటూ భావోద్వాగానికి గురై ఈ అవార్డ్‌ను శాంతికాముకులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డ్ పొందిన ఈ చిత్రాన్ని ఈ నెల 24 నుంచి జియో సినిమాలో హిందీ, ఇంగ్లీష్ వెర్షన్స్‌లో ప్రేక్షకులు చూసే అవకాశం కల్పిస్తున్నారు.

ఉత్తమ నటుడు: కిలియన్ మర్ఫీ



టెలివిజన్ సిరీస్ పీకీ బ్లైండర్స్‌లో థామస్ షెల్బీగా కిలియన్ మర్ఫీ అందరికీ సుపరిచితమే. ఈ నటుడు క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వం వహించిన బ్యాట్‌మెన్ ట్రయాలజీ, ఇన్‌సెప్షన్, డన్‌కిర్క్ చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషించారు. ఓపెన్‌హైమర్‌లో అణు బాంబు తయారు చేసిన థీరియాటికల్ ఫిజిసిస్ట్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్ పాత్రను పోషించారు మర్ఫీ. అణు బాంబు విస్ఫోటనం జరిగే సందర్భాల్లో ఆయన కనబరిచిన భావోద్వేగాలు గొప్పగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో కిలియన్ మర్ఫీ నటన సినీ ప్రపంచంలోని అత్యుత్తమ ప్రదర్శనల్లో ఒకటిగా మిగిలిపోతుంది. ఉత్తమ నటుడిగా నిలిచిన కిలియన్ మర్ఫీ, ఆస్కార్ అందుకున్న తొలి ఐరిష్ సంతతి నటుడిగానూ అరుదైన ఘనత సొంతం చేసుకున్నారు. ఈ అవార్డు కోసం కిలియన్ మర్ఫీతో బ్రాడ్లీ కూపర్ (మేస్ట్రో), కోల్మన్ డొమింగో (రస్టిన్) పాల్ జియామటి (ది హోల్డోవర్స్), జెఫ్రీ రైట్ (అమెరికన్ ఫిక్షన్)లు పోటీపడ్డారు.



వేదికపైకి నగ్నంగా..

సరిగ్గా 50 ఏళ్ల క్రితం జరిగిన ఆస్కార్ అవార్డుల వేడుకలో ఎలిజిబెత్ టైలర్‌ను వేదికపైకి ఆహ్వానించినప్పుడు ఓ వ్యక్తి హఠాత్తుగా నగ్నంగా వేదికపైకి వచ్చాడు. అప్పట్లో ఆ సంఘటన సంచలనం సృష్టించింది. మళ్లీ ఇన్నాళ్లకు 96వ అవార్డుల వేదికపైకి ఓ సూపర్‌స్టార్ అలా నగ్నంగా వచ్చి బెస్ట్ కాస్ట్యూమ్స్ డిజైనర్ అవార్డ్ విజేతను ప్రకటించడం విశేషం. ఆ సూపర్‌స్టార్ మరెవరో కాదు.. రెజ్లర్ జాన్ సీనా. నగ్నంగా వేదికపైకి రావడం తనకు ఇష్టం లేదని, మగవాడి శరీరం జోక్ కాదని ఆయన చెప్పారు. వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న జిమ్మీ కిమ్మెల్ అతని చేతికి ఓ కవర్ ఇచ్చి విజేత పేరు నువ్వే ప్రకటించు.. అని వెళ్లిపోయారు. ఆ కవర్ అడ్డం పెట్టుకుని నగ్నంగానే మైకు ముందుకు వచ్చి ఆ కవర్‌ను తను ఓపెన్ చేయలేనని చెప్పారు. అప్పుడు మళ్లీ జిమ్మీ వేదికపైకి వచ్చి విజేత పేరు ప్రకటించారు.

ఆస్కార్ వేదికపై మరోసారి మెరిసిన ఆర్‌ఆర్‌ఆర్



దర్శకదిగ్గజం రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా నటించిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందడమే కాకుండా ఇందులోని 'నాటునాటు' పాట బెస్ట్ ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఎన్నికై ప్రతి తెలుగు వాడు కాలర్ ఎగరేసేలా చేసింది. ఈ సినిమాతో ఎన్టీఆర్, రామ్‌చరణ్ గ్లోబర్ హీరోలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. విదేశాల్లోనూ అభిమానుల సంఖ్య పెంచుకున్నారు. కోట్లాదిమంది భారతీయుల కలను నిజం చేసిన 'నాటునాటు' పాటను తాజా ఆస్కార్ అవార్డ్ వేదిక మరోసారి గుర్తు చేసింది. బెస్ట్ ఒరిజనల్ సాంగ్ కేటగిరిలో అవార్డ్‌ను ప్రకటించే క్రమంలో తెరపై 'నాటు నాటు' పాట బిట్‌ను ప్రదర్శించేసరికి టీవీలు చూస్తున్న భారతీయ ప్రేక్షకులు ఆనందపరవశులై నృత్యాలు చేశారు. అలాగే ఇప్పటివరకూ వచ్చిన బెస్ట్ యాక్షన్ సీక్వెన్స్‌కు సంబంధించి ఓ వీడియో ప్రదర్శిస్తూ అందులో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని రెండు యాక్షన్ షాట్స్ ప్రదర్శించడం మన సినిమాకు మరోసారి దక్కిన గౌరవం.

ఉత్తమ నటి: ఎమ్మాస్టోన్



లాలా ల్యాండ్, అమేజింగ్ స్పైడర్ మ్యాన్, బర్డ్ మ్యాన్ వంటి సినిమాల్లో ఉత్తమ నటన కనబరిచి అందరినీ మెప్పించిన నటి ఎమ్మాస్టోన్. తాజాగా ఈమె 'పూర్ థింగ్స్' అనే చిత్రంలో తన నటనతో అందరి హృదయాలను గెలుచుకోవడమే కాక ఉత్తమ నటి అవార్డునూ కొల్లగొట్టింది. ఉత్తమ నటి పురస్కారానికి ఎమ్మాస్టోన్‌కు అన్నెతె బెన్నింగ్ (నయాడ్), లిల్లీ గ్లాడ్‌స్టోన్ (కిల్లర్స్ ఆఫ్ ది ఫ్లవర్ మూన్), సాండ్రా హల్లర్(అనాటమీ ఆఫ్ ఏ ఫాల్) నుంచి గట్టి పోటీ ఎదురైనా అవార్డును ఈ నటి ఎగరేసుకుపోవడం విశేషం.

ఉత్తమ ఇంటర్నేషనల్ చిత్రం: ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్



మార్టిన్ అమిస్ రాసిన పుస్తకం ఆధారంగా ఈ హిస్టారికల్ డ్రామాను జొనాథన్ గ్లేజర్ తెరకెక్కించారు. "మనం తీసుకున్న నిర్ణయాలు మన జీవితాలని ప్రతిబింబిస్తాయి" అని అవార్డు అందుకునేటప్పుడు ఈ చిత్ర దర్శకుడు అన్నారు. 1943లో రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపులో (హాలోకాస్ట్) జరిగిన ఆరాచకాలను ఓ కుటుంబ కథ నేపథ్యంగా ఈ చిత్రంలో కళ్లకు కట్టినట్లు చూపించారు.

మంత్రముగ్ధుల్ని చేసిన మెస్సీ



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అతిరథ మహారథులతో పాటూ ఆస్కార్ వేడుకల్లో మరో విశిష్ట అతిథి మెరిసింది. ఆ అతిథి ఎవరో కాదు.. 'అనాటమీ ఆఫ్ ఏ ఫాల్' చిత్రంలో నటించిన మెస్సీ అనే కుక్క. ఈ వేడుకకు ముస్తాబై వచ్చిన మెస్సీ తన సపోర్టింగ్ నేచర్‌తో అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసి మంచి మార్కులు కొట్టేసింది. అవార్డులను ఇస్తున్నప్పుడు డాల్బీ థియేటర్‌లోని ప్రేక్షకుల కరతాళధ్వనులు ఒక ఎత్తయితే.. విజేతలను అభినందిస్తూ మెస్సీ చేసిన హంగామా మరో ఎత్తు. వేడుకకు వచ్చిన ప్రముఖలంతా మెస్సీతో సెల్ఫీ దిగారు. ప్రతీ ఏడాదీ ఆస్కార్ వేడుకల్లో ఏదో ఒక విషయం హైలైట్‌గా నిలిచినట్లే.. ఈ ఏడాది మెస్సీ నిలిచిందంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

ఉత్తమ దర్శకుడు: క్రిస్టఫర్ నోలన్



అనూహ్యమైన చిత్ర కథనాలతో ప్రేక్షకుల మెదడుకు పదును పెట్టి, వారిని సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తే దర్శకుడు క్రిస్టఫర్ నోలన్. ఆయన తెరకెక్కించిన చిత్రాలు వేటికవే విభిన్నంగా నిలుస్తుంటాయి. ప్రతీ చిత్రానికి ఒక సరికొత్త జానర్‌ను ఎన్నుకుని దానిని మరింత నూతనంగా తెరపై ఆవిష్కరించడంలో ఆయన సిద్ధహస్తుడు. ఇప్పటివరకూ సినీ చరిత్రలో నిలిచిపోయే ఎన్నో చిత్రాలను అందించిన ఆయన తొలిసారి ఈ అవార్డును అందుకోవడం విశేషం. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అణు బాంబు తయారు చేసిన థీరియాటికల్ ఫిజిసిస్ట్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్ అనే వ్యక్తి జీవిత కథ 'అమెరికన్ ప్రొమేథియస్' పుస్తకం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు నోలన్. ఆయన దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన తొలి బయో పిక్ ఇదే కావడం మరో ఆసక్తికర విషయం. ఉత్తమ దర్శకుడు విభాగంలో జస్టిన్ ట్రిఎట్ (అనాటమీ ఆఫ్ ఏ ఫాల్), మార్టిన్ స్కోర్సెస్ (కిల్లర్స్ ఆఫ్ ది ఫ్లవర్ మూన్), యోర్గోస్ లాంతిమోస్(పూర్ థింగ్స్), జొనాతన్ గ్లేజర్ (ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్) పోటీగా నిలిచారు.



నితిన్ దేశాయ్‌కు నివాళి

అంతకుముందు సంవత్సరంలో మరణించిన సినీ ప్రముఖులను ప్రస్తుతం జరుగుతున్న వేడుకలో స్మరించుకుని నివాళి ఘటించడం ఆస్కార్ ఫంక్షన్‌లో ఓ సంప్రదాయం. దానిని పాటిస్తూ గత ఏడాది మరణించిన ఆర్ట్ డైరెక్టర్, నిర్మాత నితిన్ చంద్రకాంత్‌దేశాయికి నివాళులు అర్పించింది ఆస్కార్ వేదిక. మూడు పదుల తన సినీ జీవితంలో ఆస్కార్‌కు నామినేట్ అయిన 'లగాన్' చిత్రంతో సహా పలు భారీ చిత్రాలకు నితిన్ దేశాయి కళాదర్శకుడిగా పనిచేశారు. ఆయన గొప్పతనాన్ని, పని చేసిన చిత్రాల గురించి వివరిస్తూ ఓ వీడియోను ఆస్కార్ వేదిక తెరపై ప్రదర్శించారు.

భారతీయ చిత్రానికి నిరాశ





భారత సంతతికి చెందిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ నిషా పహుజా దర్శకత్వం వహించిన 'టు కిల్ ఏ టైగర్' చిత్రానికి ఆస్కార్ వేడుకలో నిరాశ ఎదురైంది. మన దేశం నుంచి ఈ ఏడాది నామినేషన్ పొందిన ఏకైక చిత్రం ఇదే. 13ఏళ్ల నిషా అనే చిన్నారికి జరిగిన అన్యాయంపై పోరాడిన తల్లిదండ్రుల కథే ఈ చిత్రం .జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంది. ఈ చిత్రం కచ్చితంగా అవార్డును తెస్తుందన్న నమ్మకం కలిగించింది. అయితే ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం విభాగంలో '20 డేస్ ఇన్ మరియాపోల్' అనే చిత్రం పోటీగా నిలిచి అవార్డ్ గెలుచుకోవడంతో 'టు కిల్ ఏ టైగర్' వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఉక్రెయిన్ ఫిల్మ్‌మేకర్, జర్నలిస్ట్ మిస్టిస్లావ్ చెర్నోవ్ '20 డేస్ ఇన్ మరియాపోల్' చిత్రాన్ని రూపొందించారు. ఉక్రెయిన్ మీద రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత 20 రోజుల పాటు మారియో పోల్ సిటీలో జరిగిన సంఘటనలే ఈ చిత్ర కథాంశం. "ఇది ఉక్రెయిన్ చరిత్రలోనే తొలి ఆస్కార్ అవార్డు అనుకుంటా. ఉక్రెయిన్ మీద రష్యా దాడులు విరమించుకుంటే ఈ ఆస్కార్ అవార్డు వారికివ్వటానికి సిద్ధం" అని ప్రకటించారు మిస్టిస్లావ్.

దర్శకుడు సూర్యకిరణ్ కన్నుమూత



ప్రముఖ నటుడు, సినీ దర్శకుడు సురేష్ అలియాస్ సూర్య కిరణ్ (48) అనారోగ్యం కారణంగా సోమవారం చెన్నై నగరంలో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతూ నగరంలోని జెమ్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన ఆయన.. సోమవారం ఉదయం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికెళ్లిన కొద్దిసేపటికే కన్నుమూశారు. భౌతికకాయాన్ని స్థానిక కేకే నగర్‌లోని ఆయన నివాసంలో చివరిచూపు కోసం ఉంచారు. కేరళకు చెందిన సూర్యకిరణ్... తమిళంలో 'మౌనగీతంగల్' అనే చిత్రం ద్వారా బాలనటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. 'సత్యం' సినిమాతో దర్శకుడిగా మారిన ఆయన... 'ధన 51', 'బ్రహ్మాస్త్రం', 'రాజుభాయ్', 'చాప్టర్6' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. హీరోయిన్ కళ్యాణిని ప్రేమించి పెళ్లి చేసుకున్న సూర్యకిరణ్... మనస్పర్థల కారణంగా విడిపోయారు.

చెన్నై, (ఆంధ్రజ్యోతి)

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/3iPZ2Zrలో చదవండి.

ఇది ఎన్నికల సినిమా కాదు

- యాటా సత్యనారాయణ

'నేను చరిత్రను తప్పుగా చెప్పలేదు. ఒకవేళ 'రజాకార్' సినిమా కోసం అలాంటి తప్పు చేస్తే నేను చరిత్రహీనుడిగా మిగిలిపోతాను' అని దర్శకుడు యాటా సత్యనారాయణ చెప్పారు. బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, మకరంద్ దేశ్‌పాండే ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. ఈ నెల 15న తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు 'రజాకార్' విశేషాలను మీడియాకు వివరించారు. 'ఇది ఎన్నికల కోసం తీసిన సినిమా కాదు. రజాకార్ వ్యవస్థ పాల్పడిన దురాగతాలను తెరపై చూపించాను. గొడవలు సృష్టించేలా కథకు ఎలాంటి కల్పనలు జోడించలేదు. సినిమా చూశాక ఆ విషయం అందరూ అంగీకరిస్తారు. సెన్సార్ వాళ్లు 16 సందేహాలను వ్యక్తం చేశారు. వాటన్నింటికీ రుజువులు చూపించాను. మా నిర్మాత చరిత్రలో నిలిచిపోయే సినిమా చేద్దాం అన్నారు. అప్పుడు 'రజాకార్' చేద్దామని చెప్పాను. తెలంగాణకు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిందనుకుంటున్నారు. కానీ అది నిజం కాదు కదా. ఆ విషయం అందరికీ తెలియాలనే ఈ సినిమా చేశాను' అని ఆయన చెప్పారు.

దిక్సూచి
DIKSUCHI

ఎయిమ్స్‌లో నర్సింగ్ కోర్సులు

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)-డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల చేసింది. నర్సింగ్, పారామెడికల్, మెడికల్ విభాగాల్లో ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. న్యూఢిల్లీ సహా ఇతర ఎయిమ్స్ క్యాంపస్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. అభ్యర్థులు ముందుగా కోర్సులో ప్రవేశం కోరుతూ ప్రాథమికంగా నమోదు చేసుకోవాలి. ఇందుకు సంస్థ అంగీకారం తెలుపుతూ కోడ్ పంపుతుంది. దీని ద్వారా తుది రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తరవాత ధ్రువపత్రాల పరిశీలన ఉంటుంది. ఇది పూర్తయ్యాక ఎంట్రెన్స్ ఎగ్జామ్‌కు హాజరు కావాల్సిందిగా అభ్యర్థులకు అడ్మిట్ కార్డు పంపుతారు.

డిగ్రీ కోర్సులు

బీఎస్సీ(ఆనర్స్) నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్(పోస్ట్ బేసిక్), బీఎస్సీ(పారామెడికల్ కోర్సులు) ప్రోగ్రామ్‌లు ఉన్నాయి.

అర్హత: బీఎస్సీ(ఆనర్స్) నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియెట్/ పన్నెండో తరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ప్రధాన సబ్జెక్టులుగా కనీసం 55 శాతం మార్కులు సాధించి ఉండాలి. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు వస్తే చాలు. బీఎస్సీ(పారామెడికల్) కోర్సుకు ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ/మేథమెటిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/ పన్నెండో తరగతి/ తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం చాలు. బీఎస్సీ నర్సింగ్ (పోస్ట్ బేసిక్) కోర్సుకు ఏదేని గ్రూపుతో ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు డిప్లొమా(జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ) కోర్సు పూర్తిచేసి ఉండాలి. నర్సు, మిడ్‌వైఫ్‌గా స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి. పురుషులు మిడ్‌వైఫరీ ట్రెయినింగ్‌కు బదులు ఆర్నెల్ల వ్యవధి గల ఓటీ టెక్నిక్/ఆప్తాల్మిక్ నర్సింగ్/ లెప్రసీ నర్సింగ్/టీబీ నర్సింగ్/సైకియాట్రిక్ నర్సింగ్/న్యూరోలాజికల్ అండ్ న్యూరో సర్జికల్ నర్సింగ్/కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్/క్యాన్సర్ నర్సింగ్/ఆర్థోపెడిక్ నర్సింగ్ కోర్సు పూర్తిచేసి ఉండాలి.

పీజీ కోర్సులు

ఎమ్మెస్సీ(నర్సింగ్), ఎమ్మెస్సీ కోర్సులు, ఎం.బయోటెక్నాలజీ ప్రోగ్రాములు ఉన్నాయి. ఎమ్మెస్సీ కోర్సుల్లో మెడికల్ అనాటమీ, మెడికల్ బయోకెమిస్ట్రీ, బయో ఫిజిక్స్, మెడికల్ ఫిజియాలజీ, మెడికల్ ఫార్మకాలజీ, రీ ప్రొడక్టివ్ బయాలజీ అండ్ క్లినికల్ ఎంబ్రియాలజీ, న్యూక్లియర్ మెడిసిన్ టెక్నాలజీ, కార్డియోవాస్క్యులర్ ఇమేజింగ్ అండ్ ఎండోవాస్క్యులర్ టెక్నాలజీ స్పెషలైజేషన్లు ఎంచుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- బేసిక్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: ఏప్రిల్ 4
- కోడ్ జనరేషన్‌కు ప్రక్రియ ప్రారంభం: మార్చి 12 నుంచి
- కోడ్ జనరేషన్‌కు చివరి తేదీ: ఏప్రిల్ 12
- ఫైనల్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: ఏప్రిల్ 12
- వెబ్‌సైట్: aiimsexams.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/7orx27yలో చదవండి.

మైసూరు ఏఐఐఎస్‌హెచ్‌లో

అకడమిక్ ప్రోగ్రామ్‌లు

మైసూర్‌లోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ (ఏఐఐఎస్‌హెచ్)- వివిధ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. డిప్లొమా, పీజీ డిప్లొమా, డిగ్రీ, పీజీ, స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి.

డిప్లొమాలు : ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. హియరింగ్ ఎయిడ్ అండ్ ఇయర్ మౌల్డ్ టెక్నాలజీ, ఎర్లీ చైల్డ్‌హుడ్ స్పెషల్ ఎడ్యుకేషన్(హియరింగ్ ఇంపెయిర్‌మెంట్), హియరింగ్ లాంగ్వేజ్ అండ్ స్పీచ్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఒక్కో దానిలో 30 సీట్లు ఉన్నాయి. హియరింగ్ లాంగ్వేజ్ అండ్ స్పీచ్ స్పెషలైజేషన్‌కు సంబంధించి సంస్థ స్టడీ సెంటర్లలో ఒక్కోదానిలో 28 సీట్లు ఉన్నాయి.

స్టడీ సెంటర్లు: పీజీఐఎంఈఆర్ డా.రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్-న్యూఢిల్లీ, ఇందిరాగాంధీ మెడికల్ కాలేజ్-సిమ్లా, ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రీహాబిలిటేషన్(ఏఐఐ పీఆర్) -ముంబై. అర్హత వివరాలు త్వరలో ప్రకటిస్తారు.

పీజీ డిప్లొమా: ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. ఇందులో 12 సీట్లు ఉన్నాయి.

అర్హత: డిగ్రీ(ఆడియాలజీ/స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ/స్పీచ్ అండ్ హియరింగ్/స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ) ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్‌సీఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

బ్యాచిలర్ ఆఫ్ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ (బీఏఎస్ఎల్‌పీ):



ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు. ఈ ప్రోగ్రామ్‌లో 80 సీట్లు ఉన్నాయి.

బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్-స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్): ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. మొత్తం 20 సీట్లు ఉన్నాయి. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

ఎమ్మెస్సీ: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీ, ఆడియాలజీ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఒక్కో స్పెషలైజేషన్‌లో 44 సీట్లు ఉన్నాయి. రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఆర్‌సీఐ) నిబంధనల ప్రకారం సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్): ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ఈ ప్రోగ్రామ్‌లో 20 సీట్లు ఉన్నాయి. అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు ఏడాదికి పది నెలలపాటు నెలకు రూ.650 స్టయిపెండ్ ఇస్తారు.

- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మే 19
- వెబ్‌సైట్: www.aiishmysore.in

సిద్ధం అంటూ సామాన్యులపై యుద్ధం

- సభలకు రానివారిపై బెదిరింపులు, దాడులు హేయం
- మేదరమెట్లలో జగన్‌రెడ్డి బేలతనం బట్టబయలు
- సభకు రావొద్దంటూ మీడియాకి నోటీసులు దారుణం
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 11 : సిద్ధం సభల పేరిట సీఎం జగన్‌రెడ్డి సామాన్యులపై యుద్ధం ప్రకటించారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. చిలకలూరిపేట పట్టణంలోని తనక్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ.. మేదరమెట్ల సిద్ధం సభలో జగన్‌రెడ్డి బేలతనం బయట పడిందని, దౌర్జన్యాలు, లిక్కర్, పలావు పొట్లాల పంపిణీ ఎన్నిచేసినా జనం రావటం లేదనే జగన్ గ్రాఫిక్స్‌ను నమ్ముకున్నారని, ఆ విషయం బయట పడుతుందనే సభకు రావొద్దంటూ మీడియాకు నోటీసులు ఇచ్చారన్నారు. సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని బెదిరిస్తూ ప్రజలను బలవంతంగా సభలకు తరలిస్తున్నారని సభకు రాలేమన్న వారిపై వైసీపీ కార్యకర్తలు, బెదిరింపులకు, దాడులకు పాల్పడటం హేయమైన చర్యయని అన్నారు. సిద్ధం సభలో తన సొంత ఐ ప్యాక్ డ్రోన్ తిరిగినా, అది లోకేశ్ డ్రోన్ అంటూ హడలెత్తిపోయి జగన్ టీం నోరుజారి నాలుక కరుసుకుందని ఎద్దేవా చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నేతలు జేపులు నింపుకొని పేదలకు, సామాన్యులకు కష్టాలను మిగిల్చారన్నారు. ప్రజా ఆకాంక్ష మేరకే టీడీపీ, బీజేపీ, జనసేన ఒక్కటయ్యాయని, త్వరలో నియంతపాలన అంతం కాబోతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

ఇద్దరు తహసీల్దార్ల బదిలీ

గుంటూరు, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరుజిల్లాలో ఇద్దరు తహసీల్దార్లను కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి బదిలీ చేశారు. ఇటీవలే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు నుంచి బదిలీపై వచ్చిన తహసీల్దార్ జీ రాఘవేంద్రరావుకు ఫిబ్రవరి 1న ప్రత్తిపాడుమండలంలో పోస్టింగ్ కల్పించారు. అలానే పద్మజ అనే మరో తహసీల్దార్‌కు ఫిరంగిపురం పోస్టింగ్ ఇచ్చారు. వారిద్దరు విధుల్లో చేరి 40 రోజులు అయినా తిరగకముందే పరస్పర బదిలీలు చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ఈదఫా ఎన్నికల్లో తాడికొండ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు నుంచి తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండలానికి తహసీల్దార్ బదిలీ జరగడం వెనక కచ్చితంగా వైసీపీ హస్తం ఉండి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

ట్యాబులు తుస్..

- ఉమ్మడి జిల్లాలో 53 వేలకుపైగా ట్యాబుల పంపిణీ
- ఇచ్చిన రెండు నెలలకే సాంకేతిక సమస్యలు
- మరమ్మతుల కోసం ఇంజనీరింగ్ విద్యార్థులకు అప్పగింత
- కొలిక్కిరాని సమస్యలు.. నిరుపయోగంగా మూలకు..

పేద విద్యార్థులకు ట్యాబుల సాంకేతిక పరిజ్ఞానంలో విద్య అందిస్తున్నామంటూ ప్రచారం చేసుకునే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వాటి పనితీరు గురించి పట్టించుకోవడం లేదు. ట్యాబులు ఇచ్చి చేతులు దులుపుకోవడంతోనే తమపని ముగిసిందని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. ఫలితంగా విద్యార్థులు ట్యాబులు ఇచ్చిన రెండు నెలలకే సాంకేతిక సమస్యలు తలెత్తి పనిచేయడం లేదు. దీంతో రోజువాటిని పాఠశాలకు తీసుకురావడం తప్పా వాటిని వినియోగించిన పరిస్థితి కనిపించడం లేదు.



సాంకేతిక సమస్యలతో పనిచేయని ట్యాబులతో విద్యార్థులు

గుంటూరు(విద్య), మార్చి 11: ఉమ్మడి గుంటూరు జిల్లాలో 8వ తరగతి చదివే 55,727 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఈ ఏడాది జనవరిలో ట్యాబులు పంపిణీ చేశారు. ఇందులో పల్నాడు జిల్లాకు 31,215, గుంటూరు జిల్లాకు 12,232, బాపట్ల జిల్లాకు 12,125 ట్యాబులను బైజూస్ కంటెంట్‌తో అందజేశారు. అనంతరం కొంత కాలానికే ఆయా ట్యాబుల్లో సాంకేతిక సమస్యలు నెలకొన్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో దాదాపు ప్రతి పాఠశాలలో డజన్ల సంఖ్యలో ట్యాబులు మూలన పడుతున్నాయి.

ట్యాబుల్లో సాంకేతిక సమస్యలుపరిష్కరించడానికి ఇంజనీరింగ్ విద్యార్థులకు గౌరవవేతనం అందజేసి నియమించుకున్నారు. కొన్ని స్కూల్స్‌ను ఒక క్లస్టర్‌గా చేసి ఆయా క్లస్టర్స్ పరిధిలోని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులవద్ద ట్యాబుల్లో వచ్చేసాంకేతిక సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే ట్యాబ్‌లలోని సమస్యలు పరిష్కరించడంలో ఇంజనీరింగ్ విద్యార్థులు సఫలం కాలేకపోతున్నారు. ఉపాధ్యాయుల వద్దనున్న ట్యాబ్‌లలో సాంకేతిక సమస్యలు వచ్చినా పట్టించుకునేవారే కరువయ్యారు. జిల్లాలో ట్యాబుల్లోవచ్చే సమస్యలు పరిష్కరించడానికి విద్యాశాఖలో ప్రత్యేకంగా ఒక కో-ఆర్డినేటర్‌ను నియమించారు. అయితే పాఠశాలవారీగా వివరాలు సేకరించి ఆయన ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కు వివరాలు అందజేస్తున్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదు

గుంటూరు సమీపంలోని జడ్పీ స్కూల్స్‌లో దాదాపు నెల రోజుల నుంచి ట్యాబులు పనిచేయడం లేదు. ఉపాధ్యాయుల ట్యాబులు పనిచేయక పోవడంతో సాధారణ పద్ధతుల్లోనే బోధన అందిస్తున్నారు. గుంటూరు నగరంలోని 10పైగా ఉన్న మున్సిపల్ స్కూల్స్‌లో ఒక్కో స్కూల్‌లో పదికిపైగా ట్యాబుల్లో సాంకేతికసమస్యలు వచ్చిపని చేయడం లేదు.

గత ఏడాది ఇచ్చిన ట్యాబుల్లో 50 శాతం పనిచేయడం లేదు

జిల్లాలో గత ఏడాది 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 10 వేలకు పైగా ట్యాబులు ఇచ్చారు. వాటిల్లో దాదాపు సగం వరకు పనిచేయడం లేదు. కొన్ని ట్యాబుల్లో ,ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, రీల్స్ వంటి యాప్స్‌తో పాటు అశ్లీల వీడియోలు ఉన్నట్లు గత ఏడాది గుర్తించారు. ఇలా పర్యవేక్షణ లేకపోవడంవలనే ఇటువంటి పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పని ఒత్తిడితో పూర్తిస్థాయిలో టీచర్ల పర్యవేక్షణ కొరవడింది.



మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ, పక్కన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు

వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తాం

- సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
- వ్యాపారులతో ఆత్మీయ సమావేశం.. హాజరైన ఎంపీ శ్రీకృష్ణదేరాయులు

సత్తెనపల్లి, మార్చి 11: టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తామని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో ఫెర్టిలైజర్స్ సీడ్స్ డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కన్నా మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలపై ఆర్థిక భారాలు మోపిందన్నారు. వ్యాపారులను అదనపు ట్యాక్స్‌ల రూపంలో నష్టపరిచిందన్నారు. జగన్ పాలకుడిగా పనికి రాడన్నారు. కల్తీమద్యం తాగుతున్న ఎంతో మంది మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి కూల్చేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వ్యాపారులపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేసిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యాపారులు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులకు సకాలంలో నీరందించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఆళ్ళ రాఘవ, పూజల నాగేశ్వరరావు, బీ వెంకటేశ్వర్లు, పొట్టి శ్రీనివాసరావు, షేక్ బాషా, యాళం కోటేశ్వరరావు, రాఘవేంద్రరావు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కూటమి విజయం ఖాయం

- ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 11: రాష్ట్రంలో ఎన్డీయే కూటమి టీడీపీ, జనసేన కూటమివిజయం ఖాయమని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం ఉండవల్లిలోని చంద్రబాబునాయుడు నివాసంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే అనగాని కలిశారు. ఈసందర్భంగా అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, ఒక్క ఛాన్స్ అని అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని మండిపడ్డారు. యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి రానున్న ఎన్నికల్లో విజయం సాధించటం తథ్యమన్నారు. అనంతరం ప్రస్తుత రాజకీయాలపై పవన్ కల్యాణ్‌తో చర్చించారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్‌రెడ్డి

- రూ. లక్ష కోట్లు సబ్‌ప్లాన్ నిధుల దారిమళ్లింపు..
- హామీలు మరిచి అబద్ధాలు గుప్పిస్తున్న జగన్‌రెడ్డి
- విలేకరులతో మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

వినుకొండ, మార్చి11: ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన జగన్‌రెడ్డి, 99 శాతం హామీలను అమలు చేశానని అబద్దాలను గుప్పిస్తున్నాడని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ.ఆంజనేయులు అన్నారు. వినుకొండలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునతో కలసి జీవీ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ.. మాట్లడుతూ సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో నాడు చంద్రబాబునాయుడు 19 శాతం ఖర్చు చేస్తే, వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి కనీసం 15 శాతం కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల, మూడు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి గడిచిన ఐదేళ్లలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండ నిరుద్యోగులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సీపీఎస్ రద్దు చేస్తానంటూ జీపీఎస్ తీసుకొచ్చి ఉద్యోగులను దగా చేశారన్నారు. అంగన్‌వాడీల జీతాల పెంపు హామీని అమలు చేయాలని ఆందోళన చేసిన అంగన్‌వాడీలు, హెల్పర్లపై పోలీసులతో దాడులు చేయించారన్నారు. తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జిలు పెంచి రూ.64 వేల కోట్లు భారాన్ని ప్రజలపై మోపి పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిశారన్నారు. నూతన ఇసుక పాలసీ అంటూ 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటిపన్ను, చెత్తపన్ను పేరుతో పేదలను దోచుకుతున్నారని, ఒక చేత్తో ఇచ్చినట్లు ఇచ్చి మరోచేత్తో అన్నింటినీ దోచుకున్నారని ఎద్దేవా చేశారు. ఎస్సీఎస్టీబీసి మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్షల కోట్లు దారి మళ్లించి పేదలకు అన్యాయం చేశారన్నారు. 14లక్షల అసైన్‌మెంట్ భూములను వైసీపీ నేతలు శక్తులు కబ్జా చేశారని, ప్రశ్నించిన దళిత, బడుగు బలహీనవర్గాల పై దాడులు అక్రమ కేసులు పెట్టి వైసిపి దుర్మార్గాలకు పాల్పడిందని అన్నారు.

మక్కెన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రాష్ట్రానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలయిక ఎంతో అవసరమని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్నారు.

రాష్ట్రంలో ఆర్యవైశ్యుల స్ఫూర్తి ప్రదాత అయిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటును గుంటూరులో వైసీపీ నేతలు అడ్డుకోవడాన్ని జీవీ, మక్కెనలు ఖండించారు. కూటమి అధికారంలోకి రాగానే రాజదాని కేంద్రంతో పాటు నర్సరావుపేట, వినుకొండలో రోశయ్య కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో రొడ్డ వీరాంజనేయరెడ్డి, పువ్వాడ వెంకటకృష్ణ, మోటమర్రి నరసింహరావు, పెండ్యాల శ్రీను,గుడివాడ గుర్నాదం, రెడ్డి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

క్వింటాకు రూ.11 వేలు పరిహారం ఇవ్వాలి

- కోల్డ్‌స్టోరేజ్ యజమాని ఇంటి వద్ద పసుపు రైతుల నిరసన



కోల్డ్ సోరేజ్ యజమాని ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న పసుపు రైతులు

గుంటూరు(తూర్పు), మార్చి11: క్వింటాను రూ. 11 వేలు నష్ట పరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలంటూ గుంటూరు చంద్రమౌళినగర్‌లోని దుగ్గిరాల కోల్డ్‌స్టోరేజ్ యజమాని శ్యాంబాబు ఇంటి వద్ద సోమవారం పసుపు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో బయటకు వచ్చిన శ్యాంబాబుతో రైతులు వాగ్వాదానికి దిగారు. అగ్ని ప్రమాదం జరిగి 2 నెలలు గడిచినా ఇంతవరకు బాధిత రైతులను పరామర్శించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోల్డ్‌సోర్టేజ్‌కు రెండు పేర్లతో బీమా ఎందుకు చేసారని, నివేదిక ఇచ్చిన తర్వాత మరలా 20వేల బస్తాలను జాబితాలోకి ఎందుకు చేర్చారని నిలదీశారు. దాదాపు 700 మంది పసుపు రైతులకు రూ.100 కోట్లు మేర నష్టం వాటిల్లిందని, కానీ అధికారులు రూ.40 కోట్లుకు మాత్రమే బీమా ఉందని చెప్పడంపై సమాధానం చెప్పాలన్నారు. రైతుల ఆందోళనపై స్పందించిన శ్యాంబాబు రైతుల డిమాండ్లపై తన కుటుంబ సభ్యులతో చర్చించి రెండు రోజుల్లో నిర్ణయం చెబుతామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నాను విరమించారు. బాపట్ల రైతు సంఘ నేతలు వెంకట్రామయ్య మాట్లాడుతూ రెండు రోజుల్లో నిర్ణయం తెలపకపోతే భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తా మని స్పష్టం చేశారు. ధర్నాలో రైతు సంఘ నాయకులు చిన రామిరెడ్డి, సురేంద్ర, భాస్కరరెడ్డి, శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పల్నాడు ఆత్మాభిమానం గెలవాలి

- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మార్చి 11: 'గురజాల ప్రజల ఆత్మాభిమానం గెలవాలి, కాసు మహేష్‌రెడ్డి అహంకారం ఓడిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారు' అని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పిడుగురాళ్లలోని ఓ కల్యాణ మండపంలో పట్టణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న యరపతినేని మాట్లాడుతూ.. కార్పెంటర్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించామని, టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చి పనిముట్లు అందజేస్తామన్నారు. యరపతినేని శ్రీనివాసరావు కూడా మీ కుటుంబ సభ్యుడేనని, టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా వున్న తనకు ఓటువేసి పల్నాడు ఆత్మాభిమానం గెలిచేలా చూడాలన్నారు. కొవిడ్ సమయంలో కార్పెంటరీ కార్మికులకు పనులులేక పస్తులుంటే అధికార పార్టీలోని ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. పైగా ఇసుక పాలసీ పేరుతో ఇసుకకు కృత్రిమ కొరత సృష్టించి, లక్షలాది మంది కార్మికులకు పనులు లేకుండా చేసి, వారి పొట్టకొట్టారన్నారు. ఈ విషయాలన్నింటినీ భవన నిర్మాణరంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఎవరూ మర్చిపోలేదన్నారు. ఇప్పుడు మరోమారు ఇంకో ఛాన్స్ ఇవ్వండి అంటూ వస్తున్న మరోసారి మరోచాన్స్ అంటూ మభ్యపెట్టేందుకు మనముందుకు వస్తున్నారని, అలా వచ్చే వారికి ఓటు వెయ్యవద్దని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఖాదర్‌వలి, ఖాశింసైదా, సుతారు నాగమల్లేశ్వరరావు, మల్లెం నాసరయ్యచారి, పదిర బ్రహ్మయ్య, మిరియాల బ్రహ్మం, యరగాని వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

అవకాశాలను ఉపయోగించుకోండి

- విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- ఘనంగా ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఫెస్టివల్

గుంటూరు(విద్య),మార్చి 11: విదేశాల నుంచి వచ్చిన విద్యార్థులు భారతదేశంలో విస్తృతంగా పర్యటించడంతోపాటు ఇక్కడి అవకాశాలను ఉపయోగించుకోవాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సూచించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డీన్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో 'ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఫెస్టివల్'ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 దేశాలకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విదేశీ విద్యార్థులు వారి దేశానికి, భారతదేశానికి మధ్య బలమైన సంబంధాలను నిర్మించడానికి రాయబారులుగా మారవచ్చునని సూచించారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ,రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ద్రోహి జగన్ రెడ్డి

- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్

గుంటూరు, మార్చి 11 : గత టీడీపీ హయాంలో కళకళలాడిన గిరిజన జీవితాలు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దుర్భిక్షానికి గురి కావాల్సింది వచ్చిందని ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గిరిజనులకు సంబంధించి 16 సంక్షేమ పథకాలు రద్దు చేయడమే కాకుండా వాళ్ల పైన అక్రమంగా హత్య కేసులు బనాయించడం జరిగిందన్నారు. అధికారం రాక ముందు నా ఎస్టీలు, నా బంధువులు అనిచెప్పి అనంతరం ఎస్టీలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. గిరిజన గ్రామాల్లో తాగేనీటి సమస్య అధికంగావున్నా పట్టించుకునే నాధుడే లేడన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వాడుకొని గిరిజనులకు మొండి చేయి చూపిస్తున్నారన్నారు. బీఏఎస్ స్కీమును తీసివేయడంతో 17వేల మంది గిరిజన విద్యార్థులు విద్యకు దూరమయ్యారన్నారు. గతంలో ల్యాండ్ పర్చేజ్ స్కీంను కూడా రద్దు చేశారన్నారు. ఇది గిరిజన వ్యతిరేక ప్రభుత్వమని, గిరిజనుల ఫుడ్ బాస్కెట్ పథకాన్ని రద్దు చేసి మూడు లక్షల 77 వేల మంది పొట్ట కొట్టాడన్నారు. ఇలాంటి దుర్మార్గ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని గిరిజనులు గ్రహించారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదుమంది గిరిజనులకు కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేసిన పాపానపోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ ద్వారా అమలుచేసిన గిరిజన సంక్షేమ పథకాల లబ్ధిదారులతో జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయాలు కలకల లాడగా నేడు జగన్ పాలనలో మూతపడాయన్నారు. మీరు ఎన్ని సిద్ధం సభలు పెట్టినా జగన్ ప్రభుత్వాన్ని ఓడించటానికి గిరిజనులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



మందడం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న రైతులు

అమరావతి పతనం కోసం వైసీపీ విశ్వప్రయత్నం

- 1546వ రోజుకు చేరుకున్న రైతుల దీక్షలు, ఆందోళనలు

తుళ్లూరు, మార్చి 11: ప్రజా సమస్యలను గాలికొదిలేసి రాజధాని అమరావతి పతనం కోసం సీఎం జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు ఈ ఐదేళ్లు విశ్వప్రయత్నం చేశారని, ఎవరెన్ని కుట్రలకు పాల్పడినా ప్రజా రాజధానిని ఎవరూ ఆపలేరని, ఎప్పటికి ముమ్మాటికి రాష్ట్ర రాజధాని అమరావతేనని ధర్నా శిబిరంలో దీక్షల్లో పాల్గొన్న రైతులు స్పష్టం చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు సోమవారం నాటికి 1546వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి ప్రతపాదించిన మూడు రాజధానులు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికే తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం కాదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 10వేల కోట్లతో అమరావతి అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సకల సౌకర్యాలతో అందరికి సమానదూరంలో ఉన్న అమరావతిని నిర్వీర్యం చేసి సీఎం జగన్‌రెడ్డి పైశాచికానందం పొందుతున్నాడని ఆరోపించారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు, తాడికొండ మంగళగిరి నియోజకవర్గాలలో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

విద్యుత్ షాక్‌తో బాలుడి మృతి

చిలకలూరిపేట, మార్చి 11 : చిలకలూరిపేట పట్టణంలోని డైక్‌మెన్ కాలనీలో విద్యుత్ షాక్‌కు గురై మార్పూరి భవానీ శంకర్ (10) అనే బాలుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న ఈ బాలుడు శనివారం పక్కింటి డాబాపై స్నేహితులతో కలసి ఆడుకుంటున్నాడు.ప్రమాదవశాత్తు డాబా పక్కనే విద్యుత్ తీగలకు ఈ బాలుడి చేతులు తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడిని గుంటూరు జీజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. బాలుని తండ్రి సీతయ్య ఫిర్యాదుమేరకు అర్బన్ ఎస్‌ఐ సుమన్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా గ్రంథాలయ కార్యదర్శిగా సుబ్బరత్నమ్మ

గుంటూరు(తూర్పు), మార్చి11: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శిగా వంకదారి సుబ్బరత్నమ్మ నియమితులైయ్యారు. ఈమేరకు గుంటూరు, అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుబ్బరత్నమ్మను జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బత్తుల దేవానంద్, సీనియర్ అసిస్టెంట్ సీతారామయ్య సిబ్బంది చిన్నపరెడ్డి, దుర్గారెడ్డి, బ్రహ్మయ్య, కంపా శ్రీను తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.33
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

1,33,776 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 1,44,196 మిర్చిటిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,33,776 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 1,00,209 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయల ధరలు ఈ విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	19500
నెంబరు. 5	10500	15500
273	11000	13500
341	9000	18200
4884	10000	17600
సూపర్ 10	13000	15700
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20700
బ్యాడిగి	10000	20500
దేవనూరు డీలక్స్	10000	17500
తెల్లకాయలు	5000	12500

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

పారుపల్లిని సందర్శించిన అధికారుల బృందం

● గ్రామంలో 32 డెంగీ కేసులు ఉన్నట్టు గుర్తింపు



గ్రామంలో జ్వర పీడితుల వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారుల బృందం

క్రోసూరు, మార్చి 11: మండలంలోని పారుపల్లి గ్రామాన్ని సోమవారం క్రోసూరు మండల వైద్యాధికారులు, ఇతర అధికారుల బృందం సందర్శించారు. జ్వర పీడితుల వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. గ్రామంలో 32 డెంగీ కేసులున్నట్టు వారంతా సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న ట్టు తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. దోమల వ్యాప్తి వల్లనే జ్వరాలు వ్యాపిస్తున్నాయని, దోమల నియంత్రణకు తక్షణ చర్యలు చేపడ తామని అధికారులు చెప్పారు. గ్రామంలో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని, అధికారులను అప్రమత్తం చేశామని తెలియజేశారు. పారిశుధ్యాన్ని మెరుగు పరి చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధి కారి డాక్టర్ బాల అంకమ్మబాయి ఆధ్వర్యంలోని ఒక బృందం సత్తెనపల్లిలో చికి త్స పొందుతున్న వారిని పరామర్శించారు. వైద్యసేవలను మెరుగు పరుస్తామని ఈ సందర్భంగా చెప్పారు. అధికారుల బృందంలో డాక్టర్లతో పాటు ఎంపీడీవో వెంకటరమణ, ఈవోఆర్‌డీ శివరామయ్య, మలేరియా అధికారి వెంకటేశ్వరరావు, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యాంసన్, హెల్త్ సూపర్‌వైజర్ శివుడు, హెల్త్ ప్రొవైడర్ జ్యోతి, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు, గ్రామ కార్యదర్శులున్నారు. గ్రామంలోని వీధులన్నింటినీ పరిశీలించి స్థానికులకు సూచనలు చేశారు.

ప్రభుత్వ పెట్రోల్ బంక్ నిర్మాణానికి కలెక్టర్ భూమిపూజ

మాచర్లటౌన్, మార్చి 11: పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ పెట్రోల్ బంక్ నిర్మాణానికి సోమవారం కలెక్టర్ లోతేటి శివశంకర్ భూమిపూజ చేశారు. బీపీసీఎల్ సౌజన్యంతో సుమారు కోటి రూపాయల వ్యయంతో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపా రు. జాతీయ హైవే పక్కనే ఏర్పాటు చేస్తున్న ఈ ఫిల్లింగ్ స్టేషన్ వాహన చోదకు ల కు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమా కాంత్‌రెడ్డి, తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిష నర్ వెంకటదాసు, సీఎస్‌డీటీ మురళి, ఎంఈవో వేముల నాగయ్య పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న లెనిన్‌బాబు

మాచర్లటౌన్, మార్చి 11: పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో తాగు నీటి సమస్య అధికంగా ఉందని, పరిష్కరించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్, టీడీపీ నేత లెనిన్ బాబు సోమవారం కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు వినతిపత్రం అందించారు. కాలనీలో 300 కుటుంబాల వరకు నివాసముంటున్నారని, స్థానిక అధికారు లు కొన్ని కుటుంబాలకు మాత్రమే నీటివసతి కల్పిస్తున్నారని కలెక్టర్‌కు విన్నవించారు. కాలనీలోని జగనన్న లేఅవుట్లలో ఇష్టానుసారంగా బోర్లు వేయడంతో 60 ఏళ్లుగా కాలనీలో పనిచేస్తున్న బోర్లు అడుగంటిపోయాయన్నారు. తమ కాలనీకి నూతనంగా బోర్లు మంజూరు చేయాలని కోరారు.

అమరేశ్వరునికి శివరాత్రి ఆదాయం రూ20.9లక్షలు

అమరావతి, మార్చి 11: మహాశివరాత్రి పర్వదినానికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాలచాముండికా సమేత అమరేశ్వరాలయంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలు, దర్శనం టికెట్లు ద్వారా రూ.20,91,073 ఆదాయం లభించినట్లు ఈవో వేమూరి గోపి తెలిపారు. హుండీల ద్వారా రూ.7.98లక్షలు, కల్యాణ చదివింపుల ద్వారా రూ.5,831, ఇతర సేవల ద్వారా రూ.12,86,381, ఆదాయం లభించినట్లు తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఉత్సవ అధికారి సైదమ్మ బాయి, చైతన్యగోదావరి బ్యాంక్ మేనేజరు కౌశల్‌కుమార్ శర్మ, దొండపాడు, గుంటూరుకు చెందిన సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వసంతోత్సవం

మహాశివరాత్రి మహోత్సవాల్లో సోమవారం ఉదయం అమరేశ్వర ఆలయంలో మండపపూజ, నిత్యోపాసన, రుద్రహోమం, బలిహరణ, చూర్ణోత్సవం, ధాన్యకూటోత్సవం, వసంతోత్సవంతో పాటు పూర్ణాహుతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. సాయంత్రం ధ్వజావరోహణతో ఉత్సవాలు ముగిశాయి. ఈ నెల 14వరకు స్వామివారి ఏకాంతసేవ కొనసాగుతుంది.

చంద్రబాబు ముఖ్యమంత్రి ఐతేనే రాష్ట్రాభివృద్ధి

● రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్

బెల్లంకొండ, మార్చి 11: ఆంధ్ర రాష్ట్రానికి మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ తెలిపారు. సోమవారం బెల్లంకొండలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెల్లంకొండలో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ఎన్నుకుంటే రాష్ట్రం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలందరూ ఒకే తాటిపై నిలబడి పార్టీకి పూర్వ వైభవం తేవాలని కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, వైస్ సర్పంచ్ సుభానీ, సయ్యద్ జానీ, సలాం, ఇబ్రహీం, గుంజా గంగారావు, సయ్యద్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల సంఘం నాయకుడి మృతికి సంతాపం

క్రోసూరు, మార్చి 11 : క్రోసూరుకు చెందిన ముదిరాజుల సంఘం నాయకులు చింతకాయల వెంకట నరసయ్య మృతికి తెలుగుదేశం, వైసీపీ నాయకులు వేర్వేరుగా సంతాపం వ్యక్తం చేశారు. నాయకులందరూ వెంకటనరసయ్య మృతదేహాన్ని విడివిడిగా సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాంద్రు కాశయ్య ఆధ్వర్యంలో వెంకట నరసయ్య కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎంపీపీ అనుముల వెంకట రామిరెడ్డి, దుద్దుల యోహాన్, కాంద్రు సాంబయ్య, పరిశ హనుమంతరావు, షేక్ హసాన్ తదితరులు మృతదేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కూడా నివాళులర్పించారు.

ఆంజనేయులు కుటుంబసభ్యులకు అండగా ఉంటా

● కన్నా నాగరాజు

నకరికల్లు, మార్చి 11: పిండి ఆంజనేయులు కుటుంబసభ్యులకు తాము అండగా ఉంటామని గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు అన్నారు. సోమవారం నకరికల్లులో పిండి ఆంజనేయులు మరణవార్త తెలుసుకున్న కన్నా నాగరాజు ఆంజనేయులు భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయన వెంట రామదాసు, మాధవరావు, సామ్రాజ్యం, పానాది రాంబాబు తదితరులుపాల్గొన్నారు.

సీనియర్ టీడీపీ నేత ప్రకాశరావు మృతి

రెంటచింతల, మార్చి 11 : సీనియర్ టీడీపీ నేత, మాజీ ఎంపీటీసీ తోకల ప్రకాశరావు (58) సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్న దళిత నేత ప్రకాశరావు ఏ ఎన్నికల్లోను పక్క చూపులు చూడలేదని ఇదే పార్టీపై ఆయనకున్న అంకితభావానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్రనేత యరపతినేని శ్రీనివాసరావు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిలు సంతాపం వెలిబుచ్చి పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీ ఎం రాజ్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్బిరెడ్డి, నారాయణపురం శ్రీను, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేసిన 'మందపాటి'

దాచేపల్లి, మార్చి 11: ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేసిన వ్యక్తిగా మందపాటి నాగిరెడ్డి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. సోమవారం నాగిరెడ్డి స్థూపం వద్ద 14వ వర్ధంతి సభను నిర్వహించారు. సీపీఐ నాయకులు మాట్లాడుతూ నాగిరెడ్డి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. గ్రామ మునసబుగా, ఎమ్మెల్యేగా పనిచేసి కమ్యూనిస్టు పార్టీలో చేరి అనేక ప్రజాఉద్యమాలు చేశారని తెలిపారు. బళ్లారి జైల్లో ఉండగా ఖైదీల సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. 13 సంవత్సరాలు మాచర్ల, గురజాల ఎమ్మెల్యేగా పనిచేశారని, ఈ కార్యక్రమంలో బుర్రి కృష్ణారెడ్డి, మందపాటి రమణారెడ్డి, తెలనాకుల సత్యనారా యణ, షేక్ గాలీషా, తమ్మిశెట్టి శ్రీరాములుతదితరులున్నారు.

తెలుగుదేశం ద్వారానే ముస్లింలకు మేలు

● ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పక్కన కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మార్చి 11: టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ముస్లిం మైనార్టీలకు మేలు జరుగుతుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో సోమవారం నియోజకవర్గ స్థాయి ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎంపీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశారన్నారు. పోలీసులను ఉపయోగించి ఎవరిపై తప్పుడు కేసులు పెట్టించలేదన్నారు. ముందు వెనుక రెండు పోలీసు పైలెట్ వాహనాలతో తిరిగే వ్యక్తిని కాదన్నారు. ముస్లిం మైనార్టీలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. అన్ని విధాలుగా వారికి అండగా ఉంటామన్నారు. ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించలేదో ప్రశ్నించాలని ముస్లిం మైనార్టీలకు పిలుపునిచ్చారు. సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైఎస్ జగన్ అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేశాడన్నారు. ఒక్క చాన్స్ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నాడన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. మైనార్టీల జీవితాలతో సైకో జగన్ ఆడుకుంటున్నాడన్నారు. మైనార్టీలంతా ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణదేవరాయలును పలు ముస్లిం మైనార్టీల నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, నాయకులు సయ్యద్ అమీర్‌ఆలీ, సయ్యద్ మాబూ, జానీ ఖాజావలి, రాంబో బుడే, ఆతుకూరి నాగేశ్వరరావు, సయ్యద్ పెద కరీముల్లా, నూర్ బాషా జానీ బాబు, పఠాన్ నీలోఫర్, షేక్ మస్తాన్, షేక్ మాబూ సుభానీ, అబ్దుల్ మజీజ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పరిపాలనకు తెరపడే సమయం దగ్గరపడింది

● టీడీపీ జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు
● 30 రోజులు కష్టపడండి...ఐదేళ్లు సేవచేస్తా
● సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో యరపతినేని



మాచవరంలోని కొట్ల సెంటర్లో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

మాచవరం, మార్చి 11: ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అల్లకల్లోలంగా పరిపాలన చేస్తూ అరాచకాలు, అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తెరపడే సమయం దగ్గరపడిందని, టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం మాచవరంలో సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామంలోని పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి కార్డులను యరపతినేని అందజేసి వాటి గురించి వివరించారు. అనంతరం కొట్ల బజారు సెంటర్లో మాట్లాడుతూ 2019లో అలవికాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి అభివృద్ధి అంటూ లేకుండా అరాచకం చేశారని ఆరోపించారు. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పల్నాడు ప్రాంతంలో అధికార దాహంతో 11మంది టీడీపీ నాయకులను చంపించారని, అక్రమ క్వారీ గుంతల్లో పడి 8మంది చిన్నారులు మృతి చెందారని తెలిపారు. అంతేకాకుండా పిన్నెల్లి, తురకపాలెం గ్రామాల్లో వైసీపీ నాయకులు చేసిన అరాచకాలకు గ్రామాలు వదిలి వెళ్లాల్సిన పరిస్థితులు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జరిగాయన్నారు. పల్నాడు ప్రాంతంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి పోలీసులతో కొట్టించారని, అలాంటి వారిని గుర్తు పెట్టుకొని అధికారంలోకి రాగానే తగిన మూల్యం చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నెలరోజులు కష్టపడండి.. ఐదేళ్లు మీకు సేవ చేస్తానంటూ యరపతినేని తెలిపారు. 2024 ఎన్నికలలో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బడిగుంచల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యడ్లపల్లి రామారావు, చల్లాపల్లి నరసింహారావు, కొల్లి కృష్ణమూర్తి, కాశిమళ్ల శౌరిబాబు, షేక్ హసన్‌వలి, మాబువలి, ముప్పన వెంకటేశ్వర్లు, వై ఆనందరావు, కె.శివ, పి.రామయ్య, పి.సత్యనారాయణ, టైలర్ నాగార్జున, ఎం సైదావలి, జి.రామారావు, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, మాలపాటి మల్లయ్య, పలు గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా సౌమిత్ చౌదరి జన్మదిన వేడుకలు



వంద కేజీల కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు సౌమిత్ చౌదరి



కేక్ కట్‌చేస్తున్న సౌమిత్‌తో పాటు వెన్నా సాంబశివారెడ్డి, వరప్రసాద్

పెదకూరపాడు, మార్చి 11: తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి జన్మదిన వేడుకలను సోమవారం రాత్రి సౌమిత్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ద్విచక్ర వాహనాలతో లింగంగుంట్ల నుంచి పొడపాడు వరకు ర్యాలీ నిర్వహించి పొడపాడులో సౌమిత్ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను సౌమిత్ చౌదరి కట్ చేశారు. లింగంగుంట్లలో పలు చోట్ల ఏర్పాటు చేసిన కేక్‌లతో పాటు వంద కేజీల భారీ కేక్‌ను టీడీపీ మండల నేతల ఆధ్వర్యంలో సౌమిత్ చౌదరి కట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేస్, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావులు మాట్లాడుతూ సౌమిత్ అనేక మందికి ఆర్థిక చేయూతను అందిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు వెన్నా సాంబశివారెడ్డి, డీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాద్, మండల నేతలు మద్దినేని వెంకట సత్యనారాయణ, షేక్ ముంతాజ్, ఎల్లలచెరువు సురేష్, షేక్ మిలటరీ మౌలాలి, గన్నమనేని మహేష్, జాగర్లమూడి రఘు, గుంటుపల్లి కోటేశ్వరరావు, బుల్లిబాబు, గంగినేని చిన్నా, మాదినేని సుధాకర్, వడ్లమూడి చిన్న, అప్పారావు, యలమంచలి శ్రీను ఉన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



కన్నా, లావుల సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన షేక్ ఫాతిమ

సత్తెనపల్లి, మార్చి 11: వైసీపీ పట్టణ మహిళ అధ్యక్షురాలు షేక్ ఫాతిమా ఆమె భర్త సాంబాలు సోమవారం వైసీపీ వీడి టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సమక్షంలో టీడీపీలో చేరారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సత్తెనపల్లి, మార్చి 11 : పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం కొర్రపాటి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని, స్టడీ మెటీరియల్‌ను కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి రానున్న 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అందరూ మంచి మార్కులు సాధించాలని, విద్యార్థులందరికీ కన్నా ఆల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో కొర్రపాటి సురేష్, నాయకులు ఆళ్ళ అమరేశ్వరరావు, కట్టా రమేష్, గుంటూరు ఆశీర్వాదం, పూజల వెంకట కోటయ్య, బీ సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ బదిలీ

పిడుగురాళ్ల, మార్చి 11: పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ధనలక్ష్మి గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఎన్నికల విధులకు బదిలీ కాగా మాచవరం తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న సరోజిని పిడుగు రాళ్ల డీటీగా బదిలీ అయ్యారు. సోమవారం ఇద్దరు విధుల్లో చేరారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

విజయపురిసౌత్, మార్చి 11: స్థానికంగా ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ఆడెపు బ్రహ్మం, కోటయ్య ఆధ్వర్యాన అర్చకులు వడ్లమాను సుబ్రహ్మణ్యచారి వేదమంత్రోచ్చరణల మధ్య గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం జరిపారు. మాంగల్యధారణ, తలంబ్రాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారిని మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగించారు.

ఆర్టీసీకి రూ.9,18,681ల ఆదాయం

మాచర్ల రూరల్, మార్చి 11: సాగరమాత మహోత్సవాలు, మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆర్టీసీ బస్సు సర్వీసులకు గాను మాచర్ల ఆర్టీసీకి రూ.9,18,681ల ఆదాయం సమకూరినట్లు డీఎం రెంటాల పిచ్చయ్య తెలిపారు. సాగరమాత ఉత్సవాలకు రూ.5,99,505లు, శివ రాత్రికి రూ.3,19,176ల ఆదాయం వచ్చిందన్నారు.

అచ్చంపేటలో వరుస దొంగతనాలు

అచ్చంపేట, మార్చి 11: అచ్చంపేటలో సోమవారం తెల్లవారుజామున వరుస దొంగతనాలు జరిగాయి. స్థానిక శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5,600 నగదు, దాని సమీపంలో ఉన్న రైస్ మిల్లు పక్కన కిరాణా షాపులో రూ.550వేలు నగదు చోరీకి గురయ్యాయి. కిరాణా షాపులో పైన రేకులను పగులగొట్టి లోనకు దిగినట్టు ఆనవాళ్ళు ఉన్నాయి. జడ్పీ ఉన్నత పాఠశాలలో తలుపులు పగులగొట్టి ప్రధానోపాధ్యాయిని రూంలో ప్రవేశించి రూ.5,600 చోరీ చేశారు. ఇదిలా ఉండగా చిగురుపాడు సమీపంలోని ఆంజనేయస్వామి గుడిలో హుండీని సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లి పగులగొట్టారు. అచ్చంపేట సీఐ షేక్ కరీముల్లా షావలి కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం క్లూస్ టీమ్ వస్తున్నట్టు ఆయన తెలిపారు. సీసీ పుటేజ్‌ల ఆధారంగా నిందితులను త్వరలో గుర్తిస్తామని సీఐ చెప్పారు.

రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది

● జనసేన జిల్లా కార్యదర్శి హరి

దుర్గి, మార్చి 11: రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి అన్నారు. దుర్గిలోని జనసేన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకపోగా 30 ఏళ్ల వెనక్కు పోయిందన్నారు. సిద్ధం సభ అంటూ వందలాది కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. సభకు రాకుంటే ప్రభుత్వ పథకాలు కట్ చేస్తామంటూ బెదిరించి డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచుతూ వందలాది బస్సుల్లో ప్రజలను తరలించారన్నారు. బస్సు సౌకర్యం లేక సామాన్యులు ఇబ్బంది పడ్డారన్నారు. ఈ సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షుడు రుద్రాల రవి, కటకం భవన్నారాయణ, సూరె బాలసుబ్బారావు, పులిబండ్ల పిచ్చయ్య, పెద్దినీడి గోపి, వీర మహిళలు కొప్పుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం..కపోతేశ్వర స్వామి కల్యాణం

నకరికల్లు, మార్చి 11 : చేజర్ల కపోతేశ్వరాలయంలో సోమవారం తెల్లవారు జామున గంగా భ్రమరాంబ సమేత కపోతేశ్వర స్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సుప్రభాత సేవ, బలిహరణ నిర్వహించారు. రథోత్సవం, రథాంగ బలిహరణలు జరిపారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు కొండకావూరి వెంకట్రామయ్య శర్మ నిర్వహించారు. ఆలయ ఈవో వెంకయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

న్యాయవాదుల నిరసన

మాచర్లటౌన్, మార్చి 11: పట్టణంలో న్యాయవాది లక్ష్మీనారాయణపై జరిగిన దాడిని ఖండిస్తూ న్యాయవాదులు సోమవారం కోర్టు హాలు వద్ద నిరసన వ్యక్తం చేశారు. విధులు బహిష్కరించి ఆందోళన చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు, గట్ల సత్యనారాయణరెడ్డి, రమేష్‌బాబు, బాలజోజి, రామ్‌నాయక్, వరప్రసాద్, భూలక్ష్మి, శేషిరెడ్డి, రామారావు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 'శంఖారావం'ను పూర్తి చేయాలి

● మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు, మార్చి 11: నియోజకవర్గంలో రానున్న రోజుల్లో శంఖారావం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కోరారు. క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీ సభ్యులతో సోమవారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నారాచంద్రబాబు నాయు డును రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చూడాలని, పెదకూరపాడు విజయాన్ని చంద్రబాబుకు బహుమతిగా ఇద్దామన్నారు. టీడీపీని అఖండ మెజార్టీతో గెలుపొందించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభకు సమాయత్తం కావాలని కోరారు.

ఉత్తుత్తి శంకుస్థాపనలు.. బూటకపు పనులు

● వరికపూడిశెల ప్రాజెక్టుపై హైడ్రామా ● ప్రజలు నమ్మరు పిన్నెల్లి
● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, మార్చి 11: ఉత్తుత్తి శంకుస్థాపనలు.. బూటకపు పనులతో వరికపూడిశెల ప్రాజెక్టుపై అధికార పార్టీ నేతలు హైడ్రామా నడుపుతున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మండిపడ్డారు. వెల్దుర్తిలోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరికపూడిశెల పనులు ప్రారంభిస్తున్న డ్రామా మొదలుపెట్టడం, మంగళవారం రాష్ట్ర నీటి పారుదల శాఖా ప్రస్తుత, మాజీ మంత్రులు పర్యవేక్షణకు వస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదంతా వైసీపీ పొలిటికల్ స్టంట్ అన్నారు. పోలవరాన్ని పూర్తి చేస్తామని మాట ఇచ్చి చేయకుండా వదిలేసిన ఘనుడు అనిల్‌కుమార్ యాదవ్ అని విమర్శించారు. ప్రతి ఎకరాకు నీరందించి ఎలక్షన్లో ఓటు అడుగుతామని చెప్పిన ఎమ్మెల్యే పీఆర్కే మాట మీద నిలబడలేదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఎకరాలకు నీరిచ్చారో చెప్పాలన్నారు.

టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఖాజావలి



షేక్ జానీ ఖాజావలి

సత్తెనపల్లి, మార్చి 11: పట్టణానికి చెందిన న్యాయవాది, టీడీపీ ముస్లిం మైనార్టీ నేత షేక్ జానీ ఖాజావలిని టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే అచ్చెన్నాయుడు ఉత్తర్వులు సోమవారం జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి పదవి అప్పగించిన కన్నా లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అనిల్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలి

● తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్

కారంపూడి, మార్చి 11: మాజీ మంత్రి, వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన సిద్ధం సభలో టీడీపీ యువనేత నారా లోకేష్‌పై అవాకులు, చవాకులు పేలిన అనిల్‌కుమార్‌కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ఎన్నో అవార్డులు తెచ్చిన ఘనత లోకేశ్‌ది అన్నారు. పోలవరం పూర్తి చేస్తానని అసెంబ్లీలో ప్రగల్భాలు పలికి మాట తప్పిన నీకు లోకేశ్‌ను విమర్శించే స్థాయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాలు లేక వెలవెలబోయిన సిద్ధం సభను చూసి మతిభ్రమించి లోకేశ్‌పై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన



బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీలో టీడీపీ, జనసేన నేతలు

మాచర్లటౌన్, మార్చి 11: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని టీడీపీ, జనసేన నేతలు అన్నారు. సోమవారం పట్టణంలోని 9వ వార్డులో జరిగిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి టీడీపీ మ్యానిఫెస్టోను వివరించారు. అన్ని వర్గాలకు సముచితస్థానం కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని ఇంటింటికి పంపేందుకు అందరూ సంసిద్ధమవ్వాలన్నారు. రానున్న ఎన్నికల్లో బ్రహ్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మంజుల అంజి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును పిలవండి.. రాష్ట్రాన్ని కాపాడండి

● టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ

కారంపూడి, మార్చి 11: చంద్రబాబును పిలవండి.. రాష్ట్రాన్ని కాపాడండి అంటూ టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం సాయం త్రం పట్టణంలో నిర్వహించిన బాబు ష్యూ రిటీ - భవిష్యత్తుకు గ్యారంటీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మహేష్, పలిశెట్టి శ్రీనివాసరావు, జానీ, తండా మస్తాన్‌జాని, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాల్వ పేరయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలునాయక్, బవిరిశెట్టి పూర్ణచంద్రరావు, ఎస్‌పీఆర్ కృష్ణ, కాసుల శంకర్, తోట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

తరావీ నమాజ్‌లు ప్రారంభం.. రంజాన్ దీక్షలకు ఏర్పాట్లు

● ఇమామ్ మహ్మద్ షఫీ



జామియా మర్కత్ మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు

రెంటచింతల, మార్చి 11: అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం రానే వచ్చింది. అందులో భాగంగా మంగళవారం నుంచి ఉపవాసదీక్షలు ఆరంభం కానున్నట్లు ఇమామ్ హాజీ మహ్మద్ షఫీ చెప్పారు. సోమవారం రాత్రి తరావీ నమాజ్‌లు రైలుపేట జామియా మర్కత్ మసీదులో చేసినట్లు వారు చెప్పారు.

పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా రామకృష్ణారావు

మాచర్ల రూరల్, మార్చి 11: పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా గాదె రామకృష్ణారావు ఎన్నికయ్యారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో సోమవారం ఈ ఎన్నిక జరిగింది. అసోసియేషన్ సభ్యులు రామకృష్ణారావుకు అభినందనలు తెలిపారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు ప్రకటించాలి

సత్తెనపల్లి, మార్చి 11: ఎలక్టోరల్ బాండ్ల వివరాలు ప్రకటించాలని కోర్టు ధిక్కరణకు పాల్పడిన ఎస్‌బీఐపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు సోమవారం పట్టణంలోని ఎస్‌బిఐ బజార్ బ్రాంచ్ వద్ద దర్నా నిర్వహించారు. దర్నాలో పాల్గొన సీపీఎం నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఎలక్టోరల్ బాండ్ల వివరాల పేరుతో కార్పొరేటు సంస్థల నుంచి పెద్ద సంఖ్యలో డబ్బులు గుంజి అవినీతికి పాల్పడిందన్నారు. బాండ్లను ఇటీవల సుప్రీంకోర్టు రద్దు చేసిందన్నారు. మార్చి 6లోగా వివరాలను అందించాలని ఎస్‌బీఐ బ్యాంక్‌లను అదేశించిదన్నారు. ఎస్‌బీఐ కోర్టు ధిక్కరణకు పాల్పడిందన్నారు. అనంతరం తమ డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్‌కు సీపీఎం నాయకులు అందజేశారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

దుర్గి, మార్చి 11: మండల పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదనరావు, కోటయ్య కోరారు. దుర్గి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఈ మేరకు అర్జీ అందించారు. ఇందిరమ్మకాలనీ, కోలగుట్ల, ముటుకూరులో నీటి ఎద్దడి అధికంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.



పెట్రోల్‌బంక్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కలెక్టర్ శివశంకర్

ఆదాయ వనరులు సృష్టించటమే లక్ష్యం

● కలెక్టర్ శివశంకర్

కనమర్లపూడి (శావల్యాపురం) మార్చి 11: జాతీయ రహదారులు, ముఖ్యమైన రహదారుల పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, పోరంబోకు స్థలాల్లో వ్యాపార సముదాయాలను ఏర్పాటుచేసి తద్వారా అదనపు ఆదాయ వనరులను సృష్టించమే లక్ష్యంగా పెట్రోల్ బంక్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిలో మండలంలోని కనమర్లపూడి సమీపంలో పౌరసరఫరాలశాఖ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఏర్పాటుచేస్తున్న భారత్ పెట్రోల్ బంక్ నిర్మాణానికి భారత్ పెట్రోలియం అసిస్టెంట్ మేనేజర్ చంద్రకాంత్ నాయక్‌తో కలసి కలెక్టర్ శివశంకర్ సోమవారం భూమిపూజ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కనమర్లపూడి రెవెన్యూలోని 176-1 సర్వే నెంబర్‌లో 41సెంట్లు రెవెన్యూ భూమిని పెట్రోల్ బంక్ నిర్మాణానికి కేటాయించడం జరిగిందని, రెండు నెలల్లో నిర్మాణాన్ని పూర్తిచేసి మే నెలాఖరుకు ప్రారంభించేలా కృషిచేస్తున్నామన్నారు. ఇటీవల నర్సరావుపేటలోని కలెక్టర్ కార్యాలయం వద్ద పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశామని, 5వేల లీటర్ల పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరుగుతున్నాయని, నెలకు రూ.3లక్షల వరకు ఆదాయం సమకూరుతుందన్నారు. మాచర్ల పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలను తొలగించి పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సరోజినీదేవి, డీఎల్‌డీవో వెంకటరెడ్డి, ఎంఆర్వో లక్ష్మీలావణ్య, ఎంపీడీవో కవితాచౌదరి, సీఎస్‌డీటీ విద్యాసాగర్, ఆర్ఐ నాసరయ్య, సర్వేయర్ నాగేశ్వరరావు, వీఆర్వో మంగయ్య, కార్యదర్శి రవీంద్ర పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని మార్చాలని కలెక్టర్‌కు వినతి

శావల్యాపురం, మార్చి 11: మండలంలోని గుంటుపాలెంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన 141 పోలింగ్ కేంద్రాన్ని పునఃపరిశీలన చేసి గతంలో ఉన్న భవనంలోకే మార్చాలని గ్రామ నాయకులు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌కు విన్నవించారు. పెట్రోల్‌బంకు శంకుస్థాపన కార్యక్రమానికి కనమర్లపూడి విచ్చేసిన కలెక్టర్‌ను గుంటుపాలెం గ్రామస్థులు సోమవారం కలిశారు. గుంటుపాలెం తెలుగు యువత అన్నవరపు నరేంద్ర మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో 50ఏళ్ళుగా ఎన్నికలు నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని వసతులు లేవని సచివాలయంలోకి మార్చారన్నారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేశామని, వారు పోలింగ్ కేంద్రాన్ని పునఃపరిశీలన చేయాలని ఉత్తర్వులు జారీచేశారని గుర్తుచేశారు. జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చింతా గంగయ్య, గ్రామ నాయకులు ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి

● పల్నాడు జిల్లా అడ్మిన్ ఏఎస్పీ రాఘవేంద్ర

నరసరావుపేట లీగల్, మార్చి 11: జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి త్వరితగతిన పరిష్కరించేలా తక్షణం చర్యలు చేపట్టాలని పల్నాడు జిల్లా అడ్మిన్ ఏఎస్పీ రాఘవేంద్ర సోమవారం సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి సమస్యలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు అందాయి. చిలకలూరిపేట మండలం పోలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నార్నె హనుమంతరావు మిత్రునితో కలసి గ్రానైట్ క్వారీ నడుపుతున్నాడు. వారి క్వారీ పక్కన ఉన్న మరొక క్వారీని రూ.22లక్షలకు కొనగా సదరు క్వారీ అమ్మిన వారు వీరి పేరున రాయకుండా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, అడిగితే దౌర్జన్యం చేశారని ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుహాసిని

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

● 14మంది ప్రజాప్రతినిధులు, 8 శాఖల అధికారులు గైర్హాజరు

శావల్యాపురం, మార్చి 11: ప్రజా సమస్యల పరిష్కారమయ్యేందుకు మూడు నెలలకోసారి సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తుంటే వాటికి ప్రజాప్రతినిధులు, అధికారులు దుమ్మా కొడుతూ ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సమావేశానికి 11మంది ఎంపీటీసీలకు ఆరుగురు, 15మంది సర్పంచ్‌లకు ఆరుగురు మాత్రమే హాజరయ్యారు. పోలీస్, ఎక్సైజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, ఎన్నెస్పీ, హార్టికల్చర్, ఆర్టీసీ, సివిల్ సప్లైస్, అటవీ శాఖల అధికారులు కూడా గైర్హాజరయ్యారు. ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో లక్షలు ఖర్చుచేసి అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసినా విద్యార్థుల సంఖ్య మాత్రం ఆశించినా స్థాయిలో పెరగలేదన్నారు. ముండ్రువారిపాలెం గ్రామనాయకుడు పాపసాని సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న పాఠశాలలో నాడు-నేడు పనులు చేయకుండా విద్యార్థులు లేని చోట చేయడంతో నిరుపయోగంగా మారాయన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం పెచ్చులూడి విద్యార్థులకు ప్రమాదంగా మారిందని, అక్కడే అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా నిర్వహిస్తున్నారని వాపోయారు. ఎంపీడీవో కవితాచౌదరి, ఎంఆర్వో లక్ష్మీలావణ్య, వైస్ ఎంపీపీలు చెన్నంశెట్టి రంగారావు, నంబూరి ప్రభావతి, కో-ఆప్షన్ దూదేకుల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలి: సీపీఎం

యడ్లపాడు, మార్చి 11: పారిశ్రామికవేత్తలు రాజకీయ పార్టీలకు విరాళాల రూపంలో పొందిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెంటనే వెల్లడించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎలక్షన్ కమిషన్‌కు అందచేయాలని కోరుతూ సీపీఎం నాయకులు యడ్లపాడు ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరును సోమవారం కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాండ్ల వివరాలను ఎలక్షన్ కమిషన్‌కు అందించి తమకు తెలియపరచాలని సుప్రీంకోర్టు ఎస్‌బీఐని ఆదేశించిందన్నారు. అయితే జూన్ వరకు వివరాలు ఇచ్చేందుకు వీలుకాదంటూ ఎస్‌బీఐ గడువు కోరడం సమంజంగా లేదన్నారు. ఆన్‌లైన్‌లో ఉన్న వివరాలను సమర్పించేందుకు అంత సమయం అవసరం లేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం నాయకులు కారుచోల రోశయ్య, నూతలపాటి కాళిదాసు, ముత్తవరపు సీతారామయ్య, జరుగుల శంకరం, కల్లూరి రామారావు, గోగడ హరిబాబు, నంబూరు సుబ్బారావు, పిల్లుట్ల సాంబయ్య, మండెపూడి శ్రీను తదితరులు ఉన్నారు.

మహంకాళి అమ్మవారి హుండీల ఆదాయం రూ.6.86లక్షలు

నరసరావుపేట రూరల్, మార్చి 11: మండలంలోని ఇసప్పాలెం మహంకాళి అమ్మవారి ఆలయంలో సోమవారం హుండీలను లెక్కించగా రూ.6,86,297/- ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.సుధాకరరెడ్డి తెలిపారు. గడిచిన 120 రోజులకు గానూ ఆలయంలోని హుండీలను సోమవారం లెక్కించగా ప్రధాన హుండీల ద్వారా రూ.5,79,313/-, అన్నదాన హుండీల ద్వారా రూ.1,06,984/- ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.సుధాకరరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రూప్-2 దేవస్థానాల కార్యనిర్వహణ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

వినుకొండటౌన్, మార్చి 11: మున్సిపల్ కార్యలయ ఆవరణలో మున్సిపల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ డాక్టర్ దస్తగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మున్సిపల్ వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలియజేశారు.

10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

రొంపిచర్ల, మార్చి 11: మండలంలోని కొత్తపల్లి జడ్పీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్‌ను పూర్వ విద్యార్థి ఎనుముల మల్లికార్జునరావు సోమవారం పంపిణీ చేశారు. పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. 2010 సంవత్సరం నుంచి తాను 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





మురికి కూపంలా చిలకలూరిపేట

● ఎక్కడ చూసినా చెత్త కుప్పలే
● మూడు రోజులుగా నిలిచిన చెత్త తొలగింపు
● కోటప్పకొండకు సిబ్బంది కేటాంపుతో సమస్య

చెత్త కుప్పలతో నిండిపోయిన ప్రధాన వీధులు

చిలకలూరిపేట, మార్చి 11: పట్టణంలోని ప్రధాన సెంటర్లలో గత మూడు రోజులుగా చెత్త తొలగింపు జరగకపోవటంతో ఆయా ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం నెలకొన్నది. మునిసిపల్ ట్రాక్టర్లు, పారిశుధ్య కార్మికులను ఈ నెల 7వ తేదీ నుంచి కోటప్పకొండ వద్ద పారిశుధ్య పనుల కోసం కేటాయించారు. తిరునాళ్ళ అయిపోయి మూడు రోజులు గడిచినా పట్టణంలో పరిస్థితి సాధారణ స్థితికి మారలేదు. పలుచోట్ల చెత్త కుప్పలు భారీఎత్తున పేరుకుపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి చెత్తసేకరణ కూడా నిలిచిపోయింది. సోమవారం సాయంత్రం పలు ప్రదేశాల్లో ఎక్కడ పట్టినా చెత్త కుప్పలు దర్శన మిచ్చాయి. పరిస్థితిని తక్షణం చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

వినుకొండ, మార్చి 11: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ సమష్టిగా సైనికుల్లా పనిచేయాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జునరావులు కోరారు. సోమవారం పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో వైకన్వెన్షన్ హాల్‌లో కుటుంబ సాధికారి సారధుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులతోపాటు మక్కెన మల్లికార్జునరావులు హాజరై మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తప్పనిసరిగా గెలుపే లక్ష్యంగా ప్రజల్లో పనిచేయాలన్నారు. పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, దుర్మార్గాలను ఎండగట్టి ప్రజలకు తెలియపరచాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు గోవిందనాయక్, కోటా నాయక్, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, మంగాబాయి, హనుమానాయక్, సంపతి మన్నయ్య, బొల్లా వెంకటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇనిమెళ్ళ వైసీపీ నాయకులకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవీ ఆంజనేయులు, మక్కెన తదితరులు

25 కుటుంబాలు టీడీపీలో చేరిక

వినుకొండ, మార్చి 11: ఈపూరు మండలం ఇనిమెళ్ళ గ్రామం నుంచి అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 25 కుటుంబాలు పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. వైసీపీ సర్పంచి తిటిపర్తి రంజాన్ స్వరూప్, తిటిపర్తి మార్తమ్మ నిరంజన్ ఆధ్వర్యంలో మాచర్ల మస్తానయ్య, మాచర్ల వరబ్రహ్మం, ముత్తర మరియబాబు, మందపాటి వీరబాబు, గుండు అశోక్, చౌడయ్య, మాచర్ల చిన్నకోటయ్య, మాచర్ల ధనమ్మ, యరసాని తరుణ్‌తో పాటు పార్టీలో చేరిన వారికి జీవీ ఆంజనేయులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, రాపర్ల జగ్గారావు, ఐయినాల కోటేశ్వరరావు, బొల్లా వెంకటకోటయ్య, గన్నమనేని వెంకయ్య, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: బొల్లాపల్లి మండలం పమిడిపాడు, గరికపాడు గ్రామాల నుంచి పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్సీ మేపాడ చిరంజీవి సమక్షంలో 30 కుటుంబాలు సోమవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన అధికార పార్టీ ఊరిబిండి వెంకటరావు, పెద్ద లింగయ్య, పాశం గంగయ్య, సుద్దాని శ్రీనివాసరావు, తమ్మిశెట్టి రోశయ్య, రాతం అంకారావు, సాకి వెంకటేశ్వర్లు, బొల్లం అనిల్, వడ్లమూడి సురేష్, వంగమూరి మరియదాసు, రాతం ఆంజనేయులు, బెజవాడ సంజీవ్, కుమార్, సిద్ది కోటేశ్వరరావు, పిల్లి హరీష్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.

టీఎన్ఎస్ఎఫ్ నాయకుల రిలే నిరాహార దీక్షలు

ప్రత్తిపాటి శరత్ అరెస్టుకు నిరసనగా

చిలకలూరిపేట అర్బన్, మార్చి 11: మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శరత్ జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ నిరసనకు దిగారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు పావులూరి శ్రీనివాసరావు దీక్షలో కూర్చొని సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాటి కుమారుని అక్రమంగా అరెస్టుచేసి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. జగన్ నీతిమాలిన రాజకీయాలకు ఇది పరాకాష్ట అని విమర్శించారు. కాగా మండలంలోని గొట్టిపాడు పంచాయతీలోని గొట్టిపాడు, నాగబైరువారిపాలెం, గోరంట్లవారిపాలెం గ్రామాల కార్యకర్తలతో కలసి ఈపూరివారిపాలెంలో దేవాలయం వద్ద ప్రత్తిపాటి శరత్ అక్రమ అరెస్టుకు నిరసనగా అధిక సంఖ్యలో పాల్గొని నల్ల రిబ్బన్లు, ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో నాలుగు గ్రామాలకు చెందిన ఈపూరి బ్రహ్మానందం, ఎన్.ఆంజనేయులు, డి.శ్రీనివాసరావు, శివరామ్, శివప్రసాదు, కె.మోహన్‌రావు, డి.శివ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



రిలే దీక్షలో పాల్గొన్న టీఎన్ఎస్ఎఫ్ నేతలు

నాదెండ్ల మండలంలో...

నాదెండ్ల, మార్చి 11: మండలంలోని పలు గ్రామాల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అమీన్‌సాహెబ్‌పాలెం, ఇర్లపాడు, ఎండుగుంపాలెం గ్రామాల్లో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. అదేవిధంగా చిలకలూరిపేట పట్టణానికి చెందిన 9వ వార్డు టీడీపీ నాయకులు నాదెండ్లలోని నందికుంట విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో శరత్ విడుదల కావాలని కోరుతూ పూజలు నిర్వహించారు. పుల్లారావు కుటుంబంపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

యడ్లపాడు మండలంలో...


యడ్లపాడు, మార్చి 11: చేయని తప్పులను ఎత్తి చూపించి అక్రమ అరెస్టులకు పాల్పడడం వైసీపీ నైజంగా మారిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు అన్నారు. మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అక్రమ అరెస్టును నిరసిస్తూ టీఎన్ఎస్ఎఫ్, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం రాత్రి నిరసన కార్యక్రమాలు జరిగాయి. కోట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కొవ్వొత్తులతో ప్రధాన వీధుల్లో ప్రదర్శన చేశారు. తిమ్మాపురంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. టీఎన్ఎస్ఎఫ్, టీడీపీ నాయకులు, యువకులు, నల్లబ్యాడ్జీలు ధరించి దీక్షలో పాల్గొన్నారు. నిరసన కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, కందిమళ్ళ రఘురామారావు, హఫీజ్‌బేగ్, అజారుద్దీన్, మునాఫ్, వెంకటకోటయ్య, శ్రీనివాసరెడ్డి, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

●జేసీ శ్యామ్‌ప్రసాద్

నరసరావుపేట టౌన్, మార్చి 11: ప్రజల అర్జీలను సత్వరం పరిష్కరించి అర్జీలకు మోక్షం చూపాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో జగనన్నకు చెబుదాం స్పందనలో అర్జీలను స్వీకరించారు. అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్‌ప్రసాద్, జిల్లా డీఆర్‌వో కే.వినాయకం, పులిచింతల ప్రత్యేక అధికారి శ్రీరాములు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి 85 అర్జీలను అందజేశారు. అర్జీలను స్వీకరించిన అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులకు అందజేసి సత్వర పరిష్కారం చేయాలని ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అర్జీదారులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు.

ఆటోనగర్ నిర్మాణానికి శంకుస్థాపన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, మార్చి 11: పల్నాడు ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం ఆటోనగర్ అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నరసరావుపేట మండలం కేశానుపల్లి పంచాయతీ పరిధిలో నూతనంగ నిర్మించనున్న ఆటోనగర్‌కు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటు వాహన యజమానులకు, ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం రావిపాడులో నూతనంగా నిర్మించిన 2 రైతు భరోసా కేంద్రాలు, 2 వైఎస్ఆర్ ఆరోగ్య హెల్త్‌సెంటర్లు, 2 అమూల్ మిల్క్ సెంటర్లు, గ్రామంలో పలు వీదుల్లో ఇంటింటికి కుళాయిలను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

శావల్యాపురం, మార్చి 11: విద్యుత్ చౌర్యం నేరమని, విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని నర్సరావుపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. విద్యుత్‌శాఖ విజిలెన్స్ తనిఖీలలో భాగంగా మండలంలోని వేల్పూరు, కృష్ణాపురం, ఇర్లపాడు, కొత్తలూరు, శానంపూడి, గుంటుపాలెం గ్రామాలలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో 40మంది అధికారులు, 120మంది సిబ్బంది కలసి 39 బృందాలుగా ఏర్పడి 3231 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేయగా వారిలో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 127మందిని గుర్తించి రూ.6.32లక్షలను అపరాధ రుసుముగా విధించామని ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సీలు లేకపోయినా, తుప్పుపట్టినా వెంటనే విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.

మద్యం కేసులో పట్టుబడ్డ వాహనాల వేలం

శావల్యాపురం, మార్చి 11: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మద్యం కేసులో పట్టుబడ్డ వాహనాల వేలంను స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం నిర్వహించనట్లు ఎస్ఐ చల్లా సురేష్ సోమవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ హోండా అమేజ్ కారు, ఆటోలను విక్రయించేందుకు వేలం పెడుతున్నామని, ఆసక్తి కలిగినవారు ముందుగా రూ.2వేలు డిపాజిట్‌గా చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాల కోసం పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. రైటర్ శ్రీనివాసరావు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

పది క్వింటాళ్ళ మిర్చి దొంగతనం

నూజెండ్ల, మార్చి 11: కల్లంలో ఆరబెట్టిన పది క్వింటాళ్ళ మిర్చి చోరీ చేసిన సంఘటన మండలంలోని గుర్రపునాయుడు గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎండ్లూరి శ్రీనివాసరావు ఆరు ఎకరాల మిరప పైరును సాగు చేశాడు. ఇటీవల కోసిన మిరప కాయలను కల్లంలో ఉంచి పొగాకు అమ్ముకునేందుకు వెళ్ళగా కుమారుడు నరేంద్ర రాత్రి 11 గంటల వరకు కాపలా ఉండి ఇంటికి వెళ్ళాడు. ఇది గమనించిన దొంగలు గోతాలు తెచ్చుకొని పది క్వింటాళ్ళకు పైగా తరలించుకు వెళ్ళారు. ఉదయాన్నే వచ్చి చూసిన నరేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

లారీని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

వినుకొండ టౌన్, మార్చి 11: గుర్తు తెలియని లారీని ఢీకొనడంతో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన పట్టణంలోని నర్సరావుపేట రోడ్డులోని చెక్కవాగు వద్ద సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే వినుకొండ నుంచి నరసరావుపేట వైపు వెళ్తున్న లారీని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో డ్రైవర్ ఎస్కే నూర్ కు రెండు కాళ్ళు విరిగిపోయాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు 108 సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకొని క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ నూర్‌ను వెలికితీసి వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం గుంటూరుకు తరలించారు.

'సర్వేయర్, వీఆర్వోలపై చర్యలు తీసుకోవాలి'

వినుకొండ, మార్చి 11: రీ సర్వే పేరుతో పలు అవకతవకలకు పాల్పడిన సర్వేయర్ రవికుమార్‌తోపాటు బ్రాహ్మణపల్లి వీఆర్వోపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలంటూ ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటానాయక్ అన్నారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రీసర్వే కారణంగా నష్టపోయిన బాధితులతో సోమవారం తహసీల్దార్ కార్యలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటానాయక్ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి రెవెన్యూ గ్రామ అక్రమాలకు అడ్డాగా మారిందని, ఆర్భాటంగా మొదలుపెట్టిన భూసర్వే రెవెన్యూ అధికారులకు కల్పవృక్షంగా మారిందన్నారు. కోర్టు వివాదంలో ఉన్న భూములను ఆన్‌లైన్ చేస్తున్నారని కొందరికి భూములు తగ్గించి మరికొందరికి భూములు పెంచడం ఇక్కడ సర్వసాధారణమైందన్నారు. సర్వేలో జరిగిన పొరపాట్లపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు అర్జీలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేదన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఆర్.ప్రసన్నకుమార్, పీడీఎం జిల్లా అధ్యక్షుడు మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల బైక్ ర్యాలీ

చిలకలూరిపేట, మార్చి 11: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గత ఎన్నికల సమయంలో జగన్ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని చెప్పి హామీల అమలులో విఫలమయ్యారని వారు విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 20లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలతో ఓట్లు వేయించుకొని మాట తప్పారని పేర్కొన్నారు. ఓటాన్ అకౌంట్‌లోనైనా న్యాయం జరుగుతుందని ఆశించి భంగపడ్డామన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు కే మంత్రునాయక్, నాగభైరు రామ సుబ్బాయమ్మ (సీపీఐ), ఎం.రాధాకృష్ణ (కాంగ్రెస్), పేలూరి రామారావు (ఏఐటీయూసీ), బీ భగత్‌సింగ్, నసీరుద్దీన్, షేక్ కరీమూన్, బీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ చేపడుతున్న అగ్రిగోల్డు బాధితులు

వినుకొండలో...

వినుకొండటౌన్, మార్చి 11: అగ్రిగోల్డు కస్టమర్ల ఏజెంట్ల ద్వారా కట్టిన సొమ్మును వెంటనే ఇప్పించాలని అగ్రిగోల్డు కస్టమర్లు ఏజెంట్లు అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పట్టణంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు సైదావలి మాట్లడుతూ నాడు ప్రతిపక్షంలో జగన్మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు అగ్రిగోల్డు సంస్థలో పేదవారు కట్టిన ప్రతిపైసా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని నిరాహారదీక్షలు చేసిన నేపథ్యంలో అప్పటి ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అగ్రిగోల్డు సంస్థలో పేద ప్రజలు కట్టిన ప్రతిపైసా చెల్లిస్తానని హామీ ఇచ్చారేతప్ప అమలుచేయలేదన్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, అగ్రిగోల్డు బాధితులు పాల్గొన్నారు.

ములకలూరులో ఎన్‌టీఆర్, డాక్టర్ కోడెల విగ్రహాల ఆవిష్కరణ

నరసరావుపేట టౌన్, మార్చి 11: నరసరావుపేట మండలం ములకలూరులో సోమవారం నందమూరి తారకరామారావు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మాజీ సర్పంచ్ గట్టినేని చలపతిరావు విగ్రహాలను ఆవిష్కరించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, డాక్టర్ కోడెల శివరామకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, మద్దుకూరి బ్రహ్మయ్య, అబ్బూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ యువకుడి మృతి

యడ్లపాడు, మార్చి 11: రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్తిపాడు మండల తుమ్మలపాలెం గ్రామానికి చెందిన గొర్రెల పెంపకందారు అంకాల గంగయ్య (22) అదే గ్రామానికి చెందిన రమణాల వెంకటేశ్వర్లుతో కలసి శుక్రవారం కోటప్పకొండ తిరునాళ్ళకు వెళ్ళాడు. తిరిగి శనివారం ఆటోలో గ్రామానికి వస్తుండగా యడ్లపాడు మండలం వంకాయలపాడు సమీపంలో ఆటో ముందు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టింది. దీంతో డ్రైవరు ప్రక్కనే కూర్చున్న గంగయ్య తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108కు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది ప్రాథమిక చికిత్సచేసి గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ గంగయ్య ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా ఆటోను నడపడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. గంగయ్య తండ్రి సింగయ్య ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్యవైశ్య విద్యానిధికి రూ.25వేలు విరాళం

చిలకలూరిపేట, మార్చి 11: ఆర్యవైశ్య విద్యానిధికి పట్టణానికి చెందిన బదరీనాథ్, రోహిణి, మురళి, అనురాధ దంపతులు సోమవారం రూ.25వేల విరాళపు చెక్కును విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములుకు అందజేశారు. పేద విద్యార్థుల చదువుల నిమిత్తం కొప్పురావూరి రంగారావు జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందించినట్లు దాతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోట ప్రతాప్ కుమార్, కేవీఎస్ కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకో: శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట టౌన్, మార్చి 11: నరసరావుపేట పార్లమెంట్ వైసీపీ ఇన్‌చార్జి అనిల్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నెల్లూరు ప్రజలు అతని అరాచకాలను భరించలేకే పల్నాడుకు గెంటేశారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏడు శాసనసభ, ఎంపీ సీటు టీడీపీ గెలుపుఖాయమన్నారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన అనిల్‌కుమార్ పోలవరం పూర్తిచేయలేకపోయిన అసమర్థుడిగా మిగిలిపోయారన్నారు. మరోసారి టీడీపీ నేతలపై అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదన్నారు. వైసీపీ నేతలకు వత్తాసు పలుకుతున్న పోలీసులు ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

మార్కెట్ల వేలం 15కు వాయిదా

చిలకలూరిపేట, మార్చి 11: చిలకలూరిపేట మునిసిపాలిటీ కౌన్సిల్ హాల్‌లో సోమవారం ఉదయం జరగాల్సిన వివిధ మార్కెట్ల వేలంను అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్టు మునిసిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు తెలిపారు. తిరిగి ఈ బహిరంగ వేలం ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పుల్లారావు

నాదెండ్ల, మార్చి 11: మండలంలోని గణపవరంలో జనసేన నాయకుడు మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ రక్తదానం అంటే ఆపదలో ఉన్న వారికి పునఃర్జన్మ ఇవ్వటమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. సామాజిక స్పృహతో ఇలాంటి శిబిరాన్ని చరణ్‌తేజ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, జనసేన నాయకులు పి.శ్రీను, లీలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ

చిలకలూరిపేట, మార్చి 11: వివిధ ప్రాంతాల్లో ఉన్న రోటరీ క్లబ్ సభ్యులు ఒకరికొకరు స్నేహ సంబంధాలు పెంచుకొని ఆయా ప్రాంతాల్లోని విశేషాలు తెలుసుకొనేందుకు రోటరీ క్లబ్‌లను సందర్శించే కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని ఎమరాల్డ్ రోటరీ క్లబ్ సభ్యులు సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేటను సందర్శించారు. ఇందులో భాగంగా కొండవీడు కోటను రెండు క్లబ్‌ల సభ్యులు సందర్శించారు. అనంతరం స్థానిక క్లబ్ భవనంలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని వీధి వ్యాపారులకు లోపుడు బండ్లు, చెప్పులు కుట్టుకొనే వారికి గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమరాల్డ్ క్లబ్ అధ్యక్షుడు నార్ల చంద్రశేఖర్, నార్ల ఉషారాణి, బీ శంకరయ్య, తోటకూర వెంకట నారాయణ, కరణం శివ, చిలకలూరిపేట క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాపు వెంకటరావు, ఏ వేమనరెడ్డి, పండరీపురం రోటరీ క్లబ్‌కు చెందిన ఎం.లింగయ్య, చౌడయ్య, ఎస్ చంద్రశేఖరరావు, కే అంజిబాబు పాల్గొన్నారు.